Reg No 45 Estd 1925
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 257
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: సోమవారం
31—10—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ,

31-10
100742

కన్నడిగుల మధ్య సంఘర్షణ

బెంగుళూరు, అక్టో 30

మైసూరు రాష్ట్రం ఏదాత్మంగా వుండాలనే వారు నేటి మధ్యాహ్నం ఊరేగింపు, నిరాదాలతో కాంగ్రెసు అధ్యక్షుడు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న కాంగ్రెసు హాలుకు వచ్చి సంయుక్త కర్నాటక వాదులతో ఘర్షణ పడినారు ఈ కొట్లాటలో చాల మంది గాయపడినారు కర్రలుకూడ ఉపయోగించారు శ్రీ ఢేబర్ స్వయంగా కలుగ జేసుకొని వారిని ప్రశాంత పరిచారు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం స్వతంత్రం స్వయంపోషకం కాగలదు

ముఖ్యమంత్రి వైఖరిలో మార్పుకు కారణం

కాంగ్రెస్‌లో ఒకవర్గపుమద్దతు లభింపకపోవడమని జె. వెంకటేశం

హైదరాబాదు, అక్టో 30

పి ఎస్ పి ఎం ఎల్ ఎ జె. వెంకటేశం ఈ దినపత్రికా ప్రకటనను జారీ చేశారు

"ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారు అకస్మాత్తుగా తమ ధోరణి మార్చుకొని విశాలాంధ్రకు అనుకూలంగా మారుట ఆశ్చర్యమును కలిగించుచున్నది బహుశ "అతనిఅనుదరుల ఒత్తిడికి లోనయి ఈవిధంగా మారినారేమో! లేనిచో వారు వీరిని బలవరచమనిఅన్నారేమో! రాష్ట్రాల పునర్నిర్మాణసంఘసభ్యులు హైద్రాబాద్ రాష్ట్రమునకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి అన్న వాక్యాలునాకు బాగా జ్ఞాపకమున్నవి రాష్ట్రవిచ్ఛిత్తి అను హయిద్రాబాద్ మరణశాసనం"పై నేను సంతకం చేయబోను అని విశాలాంధ్రకు అనుకూలంగా మెమొరాండంపై సంతకంచేయుమని కోరగా నిరాకరించారు అప్పటితమ విధానమును, సంకీర్ణరాష్ట్రపు ముఖ్యమంత్రిగా నా అభిప్రాయాల తెలిపి ప్రజలఅభిప్రాయాలపై ప్రభావాన్ని వేయదలుచుకు అని సమర్థించుకొనవచ్చును- కాని అసలు కారణముఇది కాదు కాంగ్రెస్‌లోని రెడ్డివర్గపు మద్దతు ఉన్నంతవరకు ప్రత్యేక తెలంగాణకు బలమిచ్చి వారి మద్దతుపోయినతర్వాత తమవిధానాన్నిమార్చుకొని విశాలాంధ్రకు పూర్తిమద్దతు ఇచ్చినారు తెలంగాణా ఆంధ్రలో కలసి విశాలాంధ్ర ఎర్పడిన తెలంగాణాకు కలిగే లాభాలేమిటో అంకెలు వివరాలతో సమర్థించుకొనలేక పోయినారు తెలంగాణారాష్ట్రము ఏర్పడిన అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలహీన పడగలదని సూచించారు కాని 95 శాతము ప్రజలు శ్రామిక వర్గాలతోసహా తెలంగాణాను బలపరుస్తున్నారని గమనించుట లేదు కాంగ్రెసు వాదులలో చీలికలు వచ్చినంతమాత్రాన రాజకీయ అస్థిరత్వం రాగలదని అయిదారు సంవత్సరాలు ఈ సమస్యను వాయిదావేసిన రాజకీయ వాతావరణం పూర్తిగా చెడిపోగలదని అన్నారు తెలంగాణాప్రజలు తమప్రత్యేక రాష్ట్రసాధనకై ఎట్టి అడ్డంకులనైనా ఎదుర్కొని ఆశయాన్ని సాధించుకొనగలరు స్వార్థముతో ప్రజల తప్పుత్రోవనపేసి తెలంగాణా లేక విశాలాంధ్ర వాదులు వాతావరణాన్ని చెడగొట్టగూడదని మనవిచేస్తున్నాను

ఆంధ్ర పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్

కర్నూల్, అక్టోబర్ 30

పదిమందినభ్యులతో రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్‌ను ఆంధ్రప్రభుత్వం ఎర్పరచినది దీనికి ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు బిక్కిని వెంకటరత్నం అధ్యక్షులుగా నామినేట్ చేయబడినారు మేనేజింగ్ డైరెక్టర్ గా టి సుందరరాఘవన్ నియమించబడినారు

రు 50 లక్షలషేర్ క్యాపిటల్‌తో ఈ కార్పొరేషన్ పని ప్రారంభం కాగలదు ఈ మొత్తం 50 వేల షేర్లుగా రు వందకు ఒకటి చొప్పున చేయబడినవి రాష్ట్ర ప్రభుత్వం రు 20 లక్షల షేర్లు కొంటుంది రిజర్వుబ్యాంక్ రు 10 లక్షల షేర్లు ఇతర షెడ్యూల్డ్ బ్యాంకులు ఇన్సూరెన్సుకంపెనీలు సహకారబ్యాంకులు రు 5 లక్షల షేర్లు కొంటవి నవంబర్ 3 నుండి విజయవాడ ప్రధాన కార్యాలయంగా ఈ కార్పొరేషన్ పనిచేస్తుంది (యు పి-ఐ)

ఒరిస్సాలోని ఇనుము గనులు

అభివృద్ధి ఇండో జపాన్ సమష్టి పథకం

టోకియో, అక్టోబర్ 30

ఇండియాజపాన్ సమష్టి అధ్యర్యంలో ఒరిస్సారాష్ట్రమందు ఇనుము గనుల అభివృద్ధికి స్కీము ఒకటి అమలుపరచబడగలదనిఇక్కడవెల్లడి చేయబడినది ఇటీవల సింగపూరులో కొలంబో ప్రణాళికాసమితి సమావేశమైనప్పుడు ఈ ప్లాను చర్చింపబడినదట ఒరిస్సానుండి వెలికితీయబడే ముడిఇనుమును సరఫరా చేసుకొని దానికిమారుగా జపాన్ 4ర మిలియన్ డాలర్ల యంత్ర సామగ్రిని భారతదేశానికి ఇవ్వదలుస్తున్నది జపాన్ ఏటా 20 లక్షలటన్నుల ముడిఇనుమును దిగుమతిచేసుకొనగలదు భారతదేశంనుండి ఈ పథకానికిగాను భారతదేశం 40 మిలియన్ డాలర్ల ప్రత్యేకింపదలుస్తున్నది (యు పి ఐ)

ఫజులాలీక మిషన్ సిఫార్సుల్ని ఆమోదించాలని పలువురి విజ్ఞప్తి

రాష్ట్రస్వరూపం ఏమైనా విద్యావేత్తలకృషిమారదు

వైస్ ఛాన్సలర్ డా॥ సూరి భగవంతం వివరణ

హయిద్రాబాద్, అక్టో 30

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ సూరిభగవంతంగారు నేడు బర్కూకా కళాశాలలో జరిగిన అనుబంధ కళాశాలల సంఘ 9వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సిఫార్సుల్ని ప్రస్తావించి హయిద్రాబాద్ విభజనవలన విశ్వవిద్యాలయం కొన్ని చిక్కు సమస్యల్ని ఎదుర్కొనవలసి వస్తుందన్నారు అయినా రాష్ట్రాల స్వరూపం ఎమైనా విద్యావేత్తలు విద్య కొరకే కృషి చేయగలరని అన్నారు

విశ్వవిద్యాలయం నూతన కళాశాలల్ని తెరవడానికి తన డబ్బును శక్తిని వ్యర్థపుచ్చడం తనకు సమ్మతం కాదని యీ పనిని ప్రైవేటు వర్గాలు ప్రారంభిస్తే విశ్వవిద్యాలయం, ప్రభుత్వం ప్రోత్సహిస్తాయని డా॥ భగవంతంగారు అన్నారు

హయిద్రాబాద్‌లో అనుబంధ కళాశాలలు పోలీసుచర్య అనంతరం తలెత్తినవని లేకుంటే ఉన్నత విద్యాభివృద్ధి బాధ్యత యీరాష్ట్ర ప్రభుత్వం వహించవలసి వచ్చేదని ఆయనన్నారు ఈ కళాశాలలు ఎదుర్కొనే వివిధ సమస్యల్ని పరిష్కరించడానికి అన్ని విధాల కృషి జరగాలని ఆయనన్నారు

అనుబంధ కళాశాలలు ఎం ఎ తరగతుల్ని నిర్వహించాలనే అభ్యర్థనను ప్రస్తావించి తానందుకు సుముఖంగాలేనని డా॥ భగవంతం గారన్నారు లోటు బడ్జెటులతో నడుపబడుతున్న ఈ కళాశాలలు పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల్ని నడుపడానికి తగు సౌకర్యాలు, గ్రంథాలయాలు, లేబరేటరీలు ఎర్పాటు చేయలేవు ప్రభుత్వం ప్రస్తుతం పలెగాక విశ్వవిద్యాలయం ద్వారా అనుబంధ కళాశాలలకు గ్రాంటు లివ్వాలని ఆయనన్నారు

ఇంతకు ముందు సంఘాధ్యక్షులు శ్రీ కె అనంతరాం వైస్ ఛాన్సలర్‌ను ఆహ్వానించారు

ఈ సమావేశం అనుబంధ కళాశాలలకు గ్రాంటు తదితర విషయాలను పరిశీలించినది తరువాత జరిగిన బందులో విద్యామంత్రి ఎస్కే టే, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ గుప్తకూడ పాల్గొన్నారు డా॥ ఎస్ డి సత్యాలకర్ వందన సమర్పణం చేశారు

పలువురి విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబర్, 31

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సిఫార్సులప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే ఏర్పాటు చేయబడాలని శ్రీ జె వెంకటేశం, ఎం ఎల్ ఏ సి రాములు, టి నర్సింహులు, బి రఘువీరయ్య, శ్రీమతి బి సామ్రాజ్యలక్ష్మి, మందుముల రామచంద్రరావుగారలు నేడుప్రకటించారు ప్రత్యేక తెలంగాణారాష్ట్రం స్వయంపోషకమై ఆరేండ్లవరకేగాక శాశ్వతంగా కూడ మనగలదని వీరుపేర్కొన్నారు

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జె వెంకటేశం, ఎం ఎల్ ఎ, తనప్రకటనలో ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు విశాలాంధ్రకు అనుకూలంగా తనవైఖరిని 'అకస్మాత్తుగా మార్చుకొన్నందుకు ఆశ్చర్యం కలుగుచున్నదని ఒకసారి విశాలాంధ్రకు అనుకూలంగా ఉన్న మెమొరాండంపై సంతకం చేయవలసిందని కోరగా ఆయనలాచేయ నిరాకరించారు ఎమైనా ముఖ్యమంత్రి విశాలాంధ్ర ఎందుకు ఎర్పడాలో ప్రజలకు నచ్చజెప్పడానికి ప్రయత్నించలేక పోయారు

'తెలంగాణ రాష్ట్రం ఎర్పడితే రాష్ట్రశాసనసభలో కాంగ్రెసుపార్టీ బలహీన పడుతుందని ముఖ్యమంత్రి వాదించారు కాని తెలంగాణాలో శ్రామిక జనంలో సహా నూటికి 95 మంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా ఉన్నారనే విషయాన్ని ఆయన మరచి పోయారు ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు కేవలం కాంగ్రెసువాదులలోని చీలికలే రాజకీయ అస్థిరతకు దారితీయవు

"తెలంగాణ ప్రజలు ఎట్టి కష్టనష్టాలనైనా ఎదుర్కొని తమఅభిమతమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొంటారు ఎ రాష్ట్రాన్నిబలపరిచే వారైనా విద్వేషాలకు దారితీయరాదు" అని శ్రీ వెంకటేశం పేర్కొన్నారు

శ్రీ మందుముల రామచంద్రరావు ప్రకటన

లోగడ రాష్ట్రవిభజన కూడదంటూ వచ్చిన ఆంధ్రమహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ మందుముల రామచంద్ర రావుగారు నేడొక సుదీర్ఘమైనపత్రికా ప్రకటనను జారీ చేస్తూ సత్వర విశాలాంధ్ర స్థాపన సూచనకు అంగీకరించక ఆరేండ్ల కాలం వేచియుండి ఫజులాలీ కమిషన్ చెప్పినట్లు ఆ తరువాత తాము ఆంధ్రలో చేరాలా లేదా అనే విషయాన్ని నిర్ణయించుకోవాలని తెలంగాణ ప్రజలకు హెచ్చరిక చేశారు

ఈ విషయమై యిటీవల ముఖ్యమంత్రి చేసిన ప్రకటన, తదితర అభిప్రాయాలను ప్రస్తావించి యివి చాల విషమ పరిస్థితి కల్పిస్తున్నవని ఆయన పేర్కొన్నారు రాజకీయ పక్షాలు పార్టీల బలాలతో ఎ సమస్యనైనా నిర్ణయిందవచ్చుననీ, అయితే ప్రజలు దానివలన నష్టపడగలరని ఆయనన్నారు

తెలంగాణ వెనుకబడి వున్నందున వెంటనే ఆంధ్రలో కలుపాలని సిఫార్సు చేయబడలేదని ఆయన పేర్కొన్నారు ఇదెంతయు సమంజసమన్నారు

రక్షణము, ఒడంబడికల విషయాన్ని ప్రస్తావించిమంత్రిపదవులు, ఉద్యోగాలు తదితర ఉన్నత స్థాయి రాజకీయ సమస్యలపై యివి సాధ్యమగునా? వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయ, విద్యా తదితర రంగాలలో యివి సాధ్యం కాదని ఆయనన్నారు ఆంధ్ర రైతులు తెలంగాణ రైతుల్ని దోపిడి చేయగలరని ఆయన పేర్కొన్నారు

శ్రీరాములు ప్రకటన

హయిద్రాబాద్ ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యదర్శి శ్రీరాములు ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారి ప్రకటనను ప్రస్తావించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు అంగీకరించినగాని ఏదీ ఎవరిపైనా రుద్దబడరాదని పేర్కొన్నారు

శ్రీరాములు విశాలాంధ్రను బలపరిచే ఎం ఎల్ ఎ లు తమ స్థానాలకు రాజీనామాయిచ్చి ప్రజలుతమ అభిప్రాయాల్ని బలపరుస్తున్నారో లేదో తెలుసుకొనడానికిగాను తిరిగి పోటీ చేయాలని పేర్కొన్నారు రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదిక అమలుజరుపబడిన క్షణంలో ప్రస్తుత శాసనసభలు రద్దయి, తాత్కాలిక ప్రభుత్వాలు ఏర్పడగలవు గనుక ముఖ్యమంత్రి రాజకీయ అస్థిరతను ఎందుకు ప్రస్తావించారో తెలియకున్నదని ఆయన పేర్కొన్నారు

వెనుకబడిన తరగతులవారి ప్రకటన

హైద్రాబాద్ రాష్ట్రమేరునంఘం అధ్యక్షులు శ్రీ టి నర్సింహులు ఒక ప్రకటనలో తెలంగాణలో వ్యక్తి ఆదాయం ఆంధ్రలోకంటె ఎక్కువని, మద్యనిషేధాన్ని అమలుజరిపినా తెలంగాణ నష్టపడవని పేర్కొన్నారు హైద్రాబాద్‌నగరం తెలంగాణకురాజధాని అయినంతమాత్రాన తనఆకర్షణను కోల్పోదు వచ్చేఎన్ని కలవరకు గవర్నరు పాలనఉంటుందిగాన తెలంగాణ శాసనసభలో పార్టీ బలాల ప్రసక్తిరాదు తెలంగాణ రాష్ట్రం స్వయంపోషకంగా వుంటుంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బలపరచ వలసిందిగా ఆయన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

హయిద్రాబాద్ ప్రదేశ్ వెనుకబడినతరగతులసఘఉపాధ్యక్షురాలు శ్రీమతి సామ్రాజ్య లక్ష్మి ఒకప్రకటనచేస్తూ ఉద్యోగాలకు లోనుకాకుండా శాస్త్రీయంగా ఈ సమస్యను పరిశీలించాలన్నారు ఆంధ్ర నాయకులు, విశాలాంధ్రవాదులు తెలంగాణ ప్రజల భావాలను పరిశీలించి వారిలో విశ్వాసాన్ని కలిగించాలి దీనికిగాను విశాలాంధ్రవాదులు ప్రచారాన్ని విరమించాలి

రాష్ట్ర పెరికజన కేంద్ర సంఘ అధ్యక్షుడు శ్రీ బి రఘువీరయ్య ఒక ప్రకటనచేస్తూ విశాలాంధ్రవలన కలిగే ప్రయోజనాలుగా చెప్పబడేవి దేశాలు వేరైనప్పుడు పేర్కొనవలసిన విషయాలన్నారు తెలంగాణ, ఆంధ్రకూడ ఇండియాలో భాగాలేననే విషయాన్ని మరచిపోరాదని ఆయనన్నారు ఉభయ రాష్ట్రాలూ పెద్ద ప్రాజక్టుల్ని అభివృద్ధి చేయవచ్చు సరిహద్దులో ఉన్నా ఆంధ్ర, తెలంగాణలమధ్య చాల తక్కువ ఆర్థిక సంబంధాలున్నవి ప్రస్తుతం తెలంగాణ పారిశ్రామికంగా ఆంధ్రకంటె ఎక్కువగా పురోగమించియున్నది లక్షలాది ప్రజల భవిష్యత్తు నిర్ణయించే టప్పుడు ఎట్టి భావావేశం కూడదు ప్రత్యేక తెలంగాణను తెలంగాణ ప్రజలంతా బలపరుస్తున్నారు

అరుంధతి మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ డి రాజయ్య, ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సదాలక్ష్మి, సంయుక్త కార్యదర్శి శ్రీ దేవేశ్వర్, కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎన్ బి కృష్ణారావు ఒక సంయుక్త ప్రకటనలో హరిజనులలో సహా తెలంగాణ ప్రజల ప్రయోజనాలు తెలంగాణ నాయకత్వంలోనే ఎక్కువ క్షేమకరంగా వుంటాయన్నారు తెలంగాణ హరిజనుల అభివృద్ధి దృష్ట్యా కమీషన్ సిఫార్సుల ననుసరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కోరడంలో ఎట్టి సందేహమూ కలగదన్నారు

హితరక్షక సమితి కార్యదర్శి ప్రకటన

హయిద్రాబాద్ ప్రదేశ్ హితరక్షక సమితి కార్యదర్శి శ్రీ ఎన్ నర్సయ్య ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ రాష్ట్రవిభజన, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి సిఫార్సు చేయడంలో హయిద్రాబాద్ ప్రజాభిప్రాయాన్ని బాగుగా గ్రహించినదన్నారు ఎ విధంగా చూసినా తెలంగాణ కమీషన్ సూచించినట్లు వచ్చే ఐదేండ్లకేగాక ఎల్లకాలం స్వయం పోషకంగా ఉండగలదని ఆయనన్నారు ఆంధ్రులకు రెండు రాష్ట్రాలున్నా వారు కలసి పనిచేసి అభివృద్ధిని సాధించవచ్చును

ప్రియూనివర్సిటీ కోర్సు ప్రవేశం

హైద్రాబాద్, అక్టో 31

రాష్ట్రంలోని కళాశాలలలో ప్రీ-యూనివర్సిటీ కోర్సును ప్రవేశపెట్టడానికిగాను ఒక కోటి రూపాయలను మంజూరి చేయవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయము భారత ప్రభుత్వాన్ని కోరినట్లు లుస్తన్నది

విశ్వవిద్యాలయ సెనేటీ ఈ విషయమై నియమించిన కమిటీ వివరాలను పేకరించి తరువాతి చర్య గైకొనేముందు ప్రభుత్వ వైఖరి కొరకు చూస్తున్నది

సెంట్రల్ లేబరేటరీ భవనం

ప్రస్తుతం తాత్కాలికంగా ఆర్ట్సు కళాశాల భవనంలో ఎర్పాటు చేయబడిన తమ సెంట్రల్ లేబరేటరీకి ఒక భవనాన్ని నియమించడానికై రు 10 లక్షల్ని మంజూరి చేయవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్‌ను కోరింది

విశ్వవిద్యాలయ అభ్యర్థనను పరిశీలించడానికై కమీషన్ సభ్యులిరువురు త్వరలో హైద్రాబాద్ వస్తున్నారు

సందికొండ డాంవద్ద కృష్ణానదిపై వంతెన

నిర్మించడానికి నాగార్జునసాగర్ సలహాసంఘనిర్ణయం

మాచెర్ల, అక్టో 30

నాగార్జునసాగర్ సలహా సంఘం నిన్న కృష్ణానదికి హైద్రాబాద్ వైపున ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై డాం ప్రదేశానికి దగ్గరగా కృష్ణానదిపై రోడ్డు-రైల్వే బ్రిడ్జిని నిర్మించడానికి నిర్ణయించినది

డాం నిర్మాణంతోబాటు ఈ వంతెన నిర్మాణంకూడ ఏకకాలంలో కొనసాగుతుంది

ఈ ప్రాజక్టు ప్రణాళిక క్రింద ఒక ఇంజనీరింగ్ సర్కిల్ ఉండాలని కూడ నిర్ణయించబడింది నాలుగు డివిజన్లక్రింద వుండే ఈ సర్కిల్ ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు యాజమాన్యం వహించి పట్టణాలు ప్రాజక్టు నిర్మాణంతో సంబంధించిన తదితర ఇంజనీరింగ్ పనులకు ప్రణాళికలు వేస్తారు ఈ పని ఎట్టి విలంబనా లేకుండా జరగడంకోసం సలహా సంఘానికి అధికార మివ్వడానికి సమావేశం నిర్ణయించినది

కృష్ణాజిల్లా ప్రజలకు ప్రయోజనం కలిగేటట్లు 'సాగర్ ఉరవను హెచ్చించాలని చేయబడిన సూచనను ప్లానింగ్ కమీషన్‌కు నివేదించాలని సమావేశం నిర్ణయించినది ఈసమావేశంలో హయిద్రాబాద్ ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సుమంత్రి, చీఫ్ ఇంజనీర్ మరియు ఆంధ్ర ఉపముఖ్యమంత్రి, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి, చీఫ్ ఇంజనీర్, నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్, సెంట్రల్ మరియు పవర్ కమీషన్‌కు చెందిన శ్రీ భార్గవ, కేంద్ర ఆర్థికశాఖకు చెందిన శ్రీ రామఅయ్యర్ హాజరైనారు (యు పి ఐ)

ఎస్. ఆర్. సి. నివేదిక పరిశీలన

నేడే తెలంగాణ కాంగ్రెస్ డెలిగేట్ల నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 30

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను పరిశీలించడానికై హయిదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్‌లోని తెలంగాణ, మరాట్వాడా, కర్నాటక ప్రతినిధులు విడివిడిగా నేడు గాంధీభవనంలో సమావేశము అయినారు

మరాట్వాడా ప్రతినిధులు నేటి మధ్యాహ్నం 1 గంటకే చర్చలను ముగించారు తెలంగాణ, కర్నాటక ప్రతినిధులు ఉదయం, సాయంత్రము కూడ చర్చలు జరిపారు మరాట్వాడా ప్రతినిధులు మరాట్వాడాను బొంబాయి రాష్ట్రంలో విలీనం చేయాలనే కమీషన్ సిఫార్సును ఆమోదించారు

తెలంగాణ ప్రతినిధులు రేపు ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశమై చర్చలు కొనసాగించి ఓటింగుతో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారు నేటి తెలంగాణ ప్రతినిధుల సమావేశములో వ్యవసాయ మంత్రి డా॥ ఎం చెన్నారెడ్డిగారు పరిశిష్ట హైద్రాబాద్ రాష్ట్రాన్ని ఎర్పాటు చేయవలసిన అవసరాన్ని గట్టిగా వాదింపగా, మాజీ మంత్రి శ్రీ వి బి రాజు సత్వర విశాలాంధ్రా నిర్మాణం వలన తెలంగాణ ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారని యు పి ఐ భోగట్టా

జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు రేపు మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికపై తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తారు

విశాలాంధ్ర సమస్యపై నెహ్రూకు మెమొరాండం

ఆంధ్ర, హైద్రాబాద్ ముఖ్యమంత్రుల సమావేశము

మాచెర్ల (గుంటూరు), అక్టో 31

సత్వర విశాలాంధ్ర నిర్మాణము విషయమై ఒకఒడంబడికను చేసుకొని ప్రధాని నెహ్రూ డిసెంబరులో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడానికి యిక్కడికి వచ్చినప్పుడు సంయుక్త మెమొరాండంను సమర్పించడానికై ఆంధ్ర, తెలంగాణ నాయకులు, మంత్రుల మధ్య ఉన్నతాధికార చర్చలు కొనసాగుతున్నవి

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న యిక్కడ సమావేశమై ఈ సమస్యను పరిష్కరించి విశాలాంధ్రకు వ్యతిరేకంగా నున్నవారికి నచ్చజెప్పే పద్ధతులపై చర్చలు జరిపారు

ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసౌకర్యాల విషయమై తెలంగాణ ప్రజలకు తగు ప్రాతినిధ్యం యివ్వడానికి ఆంధ్ర నాయకులు సుముఖముగా వున్నారు నవంబర్ 22 వ తేదీన కర్నూలులోజరిగే ఉన్నతాధికార సమావేశానికి ముందే ఈ రెండు సమస్యలపై ఒడంబడికకు రావడానికి ప్రయత్నం జరుగుతుంది (యు పి ఐ)

సూరత్‌లో నెహ్రూ

బ్రహ్మాండమైన స్వాగతం

సూరత్, అక్టో 30

ప్రధాని నెహ్రూ నేడు ఢిల్లీనుండి విమానంలో బరోడా వచ్చి అక్కడి నుండి రైలులో యిక్కడికి రాగా బ్రహ్మాండమైన స్వాగతమివ్వబడింది

బరోడా నుండి సూరత్‌కు వచ్చే మార్గంలో అనేక స్టేషన్ల వద్ద ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది ఆయా ప్లాట్‌ఫారంలవద్ద నెహ్రూ ప్రజల నుద్దేశించి ప్రసంగించారు

శ్రీ నెహ్రూ సూరత్‌లో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు ప్రారంభోత్సవం చేశారు

ప్రధాని గుజరాత్ పర్యటనలో ఆయన వెంట బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధి ఉన్నారు

ఆంధ్రలోని ఉప్పు, క్షారభూములు

వినియోగానికి ప్రభుత్వంచే పథకం మంజూరి

కర్నూలు, అక్టో 30

ఆంధ్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఉప్పు మరియు క్షారసంబంధమైన భూములను వినియోగానికి తెచ్చే పథకాన్ని మంజూరుచేసింది ఈ పథకం రు 1, 2, 60 ఖర్చుతో ఒక పరిశోధన కేంద్రాన్ని పెల కొల్పడానికి అవకాశమిస్తుంది దీనికి కేంద్ర వ్యవసాయ పరిశోధనా కౌన్సిల్ రు 53,000 లను యిస్తుంది, మిగిలిన మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది

విశాలాంధ్ర ఏర్పాటు ప్రజల వాంఛితమట

ముఖ్యమంత్రి ప్రకటనను సమర్థిస్తూ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

హైద్రాబాద్, అక్టో 31

భారత కమ్యూనిస్టుపార్టీ తెలంగాణ కమిటీ సెక్రటేరియట్ మరియు పి డి ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ మక్దూం మొహియుద్దిన్ ఎం ఎల్ ఎ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సత్వర విశాలాంధ్ర స్థాపన జరగాలంటూ చేసిన ప్రకటనను నేడు ఆహ్వానించారు ఇది తెలుగు ప్రజల వాంఛితాలకు అనుగుణంగా ఉందని వారు పేర్కొన్నారు

తెలంగాణ కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నేడు జారీ చేసిన ప్రకటనలో ఇంతవరకు విశాలాంధ్రపై ఎట్టి నిర్ణయాన్ని గైకొనకుండా వున్నవారికి ముఖ్యమంత్రి ప్రకటన ఆశాజనకంగా వుండగలదని పేర్కొన్నది

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ప్రజాబలం రోజురోజుకూ పెరుగుచున్నట్లు రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు చేసిన ప్రకటనకు ఆధారం లేదని కమిటీ పేర్కొన్నది, సత్వరము విశాలాంధ్ర ఎర్పడాలనే అధిక సంఖ్యాకులు మొగ్గు చూపుతున్నారని కమిటీ అభిప్రాయపడింది

తెలంగాణకు రక్షణలిస్తూ ఆంధ్ర, తెలంగాణ కాంగ్రెసు నాయకులు ఒడంబడిక చేసుకోవడానికి జరుగుతున్న ప్రయత్నం ఆహ్వానించబడింది

ప్రజాసంఘ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పి డి ఎఫ్ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ మక్దూం మొహియుద్దీన్ ఒక ప్రకటన చేస్తూ సత్వర విశాలాంధ్ర స్థాపనకు అనుకూలంగా ముఖ్యమంత్రి సకాలంలో తమ అభిప్రాయాన్ని వెల్లడించారనిపేర్కొని ఆయనను అభినందించారు

తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా హైద్రాబాదు నగర ప్రయోజనాలు విశాలాంధ్ర వంటి పెద్దరాష్ట్రంలోనే పరిఢిల్లగలవని ఆయన పేర్కొన్నారు తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై ఆంధ్ర తెలంగాణ నాయకుల మధ్య సంప్రదింపు కుదుర్చుకొనవచ్చునని

ఉపాధ్యాయులలో అసంతృప్తి

హయిద్రాబాదు, అక్టో 29

ఈ సంవత్సరము హైదరాబాదు కాలేజి ఆఫ్ ఎజ్యుకేషన్‌లో శిక్షణ బడయుచున్న గ్రాడ్యుయేట్లు టీచర్ల నుండి, యీ వర్సిటీ వారు ట్యూషన్ ఫీ వసూలుచేయుటవలన ఉపాధ్యాయులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు ఇటీవల యీవర్సిటీ కౌన్సిల్‌లో ఈ సంవత్సరము వచ్చే సంవత్సరంకూడా 'ట్యూషన్ ఫీ రద్దు చేయవలసనదని తీర్మానం కావింపబడినది కాని విద్యాశాఖ వారు ఈనిర్ణయమును అమలుచేయ వలసినది ఈ సందర్భంలో కాలేజి ఆఫ్ ఎజ్యూకేషన్ యూనియన్ తరఫున రెప్యుటేషన్ విద్యాశాఖ మాత్యులను ఈవారంలో కలిసి వెనుకటి సంవత్సరములలో వలెనే ఈ సంవత్సరము కూడా ట్యూషన్ ఫీ రద్దుచేయుట కోరబడునని యూనియన్ మెంబర్ పి వి రామకృష్ణారావుగారు తెలుపుచున్నారు

డల్లస్- టిటోచర్చలు

ప్రపంచ పరిస్థితులను సమీక్షిస్తారు

బెల్గ్రేడ్, అక్టోబర్ 29

ప్రస్తుత ప్రపంచ పరిస్థితిపై చర్చలు జరపడానికే అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటోను కలువ గోరుతున్నట్లు ప్రకటించ బడింది

డల్లస్ నవంబర్ 6వ తేదీన బ్రియోనివద్ద టిటోను కలుస్తున్నారు

అమెరికా విదేశాంగ మంత్రి యుగోస్లేవియాకు రావడం యిదే తొలిపర్యాయం కాగలదు

6 వ మహత్తర వారం

వి. శాంతారామ్ వారి

ఝనక్-ఝనక్-పాయల్ బాజె

తారలు సంధ్య, గోపీకృష్ణ, భగవాన్, మనోహర్, కేశవరావుదాటే

ప్రభాత్

హైద్రాబాదు, ఫోన్ 4543

ప్యారడైజ్

సికింద్రాబాదు, ఫోన్ 6964

ఆటల సమయములు

6-30, 9-30 గం॥

అలంకార్ చిత్రా రిలీజ్

Cima

తెలుగు సీమలో

సాంస్కృతిక పునరుజ్జీవనము

"శ్రీ దేవులపల్లి రామానుజరావు"

(8)

ఆంధ్రదేశములో సాంస్కృతిక పునరుజ్జీవనము యీ విధముగా జరుగుచుండంగా తెలంగాణములో పరిస్థితులు మరొక విధముగా నుండెను మూడు కోట్ల ఆంధ్రులలో తెలంగాణము ఒక కోటి ఆంధ్రులకు వారసులు వైశాల్యమువృష్ట్యా కూడ ఇది ఆంధ్రదేశములో మూడవ వంతు చెప్పవచ్చును గడచిన 150 సంవత్సరాలలో హైద్రాబాదుపై పోలీసుచర్య జరిగినప్పటి వరకు తెలంగాణము ఆంధ్రదేశముతో విడిగా నుండవలసివచ్చెను ఐదుచేత యీ రెండుప్రాంతాల పరిస్థితులో రాజకీయ విభేదము వలన కొంత భిన్నత్వము ఏర్పడినది సాంస్కృతికముగా అర్థికముగా యీ ఉభయ ప్రాంతాలు అవిభాజ్యములు కృష్ణా, గోదావరీ నదులు యీ రెండుప్రాంతాల ఐక్యమును నిరూపించుచున్నవి తెలంగాణములో అడవులు గనులు, చెరువులు మొదలైన ప్రకృతి సంపద కలదు ఇందుచేత అర్థికముగా పారిశ్రామికముగా ఆంధ్రదేశము తెలంగాణము రెండు విడివిడిగా నుండుటకు వీలుచేదు భిన్న పరిపాలనలు యీరెండింటిని కొంతకాలము విడివిడిగా నుంచినవి సత్వర భవిష్యత్తులో యీ రెండింటి సమైక్యత సాధింపబడగలదని ఆశింపవచ్చును హైద్రాబాదు పరిపాలకులు ఇంగ్లీషువారికి సామంతులైనప్పటికి రాజధాని నగరమైన హైద్రాబాదు పట్టణమును విడిచిపెట్టినచో ఆంధ్ర నాగరికతయొక్క ప్రభావము తెలంగాణముమీద ఎక్కువగా పడలేదని చెప్పవచ్చును మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలతో తెలంగాణము యీ నూటయేడు సంవత్సరాల నుండి ఒక రాష్ట్రముగా నున్నది కొన్ని నరిహద్దు ప్రాంతాలలో, కొంతవరకు హైద్రాబాదు నగరములో అదికూడ విద్యాధిక కుటుంబాలయందు తప్ప తెలుగువారికి మహారాష్ట్ర కర్ణాటకులకు గాఢమైన సంబంధాలు కుదురలేదు సాంస్కృతికముగా కూడ మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాల ప్రభావము యెక్కువగా తెలంగాణముమీద పడలేదు ముస్లిం నాగరికత ఉర్దూభాషా ప్రభావము యీ కాలమున తెలంగాణముమీద యెక్కువగా కన్పడుచున్నది ఉన్నత కుటుంబాలలోనేకాక సామాన్య కుటుంబాలలో కూడ ఫార్సీ ఉర్దూభాషల బోధన జరుగుచుండెను వేషములో కూడ ముస్లిం నాగరికతా ప్రభావము బాగుగా పడినది పరదా పద్ధతి, ఉన్నత కుటుంబాలలోనేకాక మధ్యతరగతి కుటుంబాలలో కూడ బాగుగా వ్యాపించినది ఇతర సందర్భాల నటుంచి నప్పటికిని వివాహాది శుభకార్యాలలో కూడ పదిమంది యొకచోట కూర్చున్నప్పుడు బంధువులు స్నేహితులు తుదకు అన్నదమ్ములు కూడ ఉర్దూభాషలో మాట్లాడుట మర్యాదగా పాటింపబడినది గ్రామాధికారులైన పటేలు, పట్వారీల పత్ర వ్యవహారాల మీద ఉర్దూభాష యొక్క ప్రభావము ప్రస్ఫుటమైనది తహసీలు కచేరీలందు ఉన్నత న్యాయస్థానమువరకు పరిపాలనా వ్యవహారభాష ఉర్దూయైనది పదవత్ పాఠశాలలో కూడ ఉర్దూభాష బోధనా భాషయైనది ఇందుచేత ఆంధ్ర మహాశయులు అక్షరాభ్యాసము తొడనే అరబ్బీ ఫార్సీ ఉర్దూలను అరంభింపవలసి అవసరము యేర్పడెను ఇంగ్లీషు పరిపాలనయందు వలెకాక ఇక్కడ ప్రాథమిక స్వత్వములు పరిపూర్ణముగా లోపించెను ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలగాని గ్రంథాలయముగాని స్థాపించరాని పరిస్థితి యేర్పడెను విశ్వప్రయత్నముగావించినను లభించు అవకాశ మసాధ్యమయ్యెడిది సంస్కృతాంధ్రములను స్మరించువారి సంఖ్య క్షీణించెను ఈ విధమైన పరిస్థితుల ఫలితము వలన హైద్రాబాదు ఆంధ్రులు స్థితిగతులు 1920 వ ప్రాంతమున యీ విధముగా నుండెనని ఆంధ్రోద్యమ చరిత్రకారుడైన ఆంధ్ర చాతామా, పద్మవిభూషణ బిరుదాంకితుడైన మాడపాటి హనుమంతరావు పంతులు గారిట్లు వర్ణించినారు " తెలుగువారు రాజ్యాంగము నందు ఏ మాత్రము గొప్ప స్థితికి వచ్చినట్లు కానరాదు కొన్ని సంవత్సరాల క్రింద హైకోర్టు జడ్జి పదవిని అకస్మికముగా పొందిన ఒక నాయుడు గారిని పదవి వేంతిమేని హైకోర్టు ఒడ్డి పదవికి వచ్చిన తెలుగువాడు లేనేలేడు వైస్రాయి యందు పుడు పనిచేయుచున్న ఒకరిద్దరిని లెక్కలోనికి తీయకొనని పక్షమున ఉన్నతోద్యోగములందున్న తెలుగువారు లేనేలేరని నిస్సంశయముగా చెప్పవచ్చును 1895 లో హైద్రాబాదునందు శాసన నిర్మాణ సభ యొకటి స్థాపించబడినది అప్పటి నుండి నేటివరకు ఒక ఆంధ్రుడేయు దానిలో సభ్యుడగు భాగ్యము పొందలేదు పలువురు వాందువులీ రాజ్యమున అవ్వల్ తాలూకాదార్లుగను నుబేదార్లుగను పనిచేసిరి కాని ఆంధ్రుడెవ్వడును అట్టి గౌరవమునకు బాత్రుడు కాలేదు నూరురూపాయలకు మించిన నెలవేతనము తీసుకొనువారిని వేళ్ళపైన మనము లెక్కింపవచ్చును హైద్రాబాదు హైకోర్టులో ప్రముఖులుగా పనిచేయుచున్న న్యాయవాదులలో ఆంధ్రుడెవడైన యున్నాడా యని సంశయింపవలసి యున్నది మహారాష్ట్ర రైతు వర్తకాభివృద్ధి సాధనములకు పంటలను పండించుచున్నాడు కాని తెనుగు రైతు ఇంకను భోజనమున కవసరముగు పంటలను పండించుటతోనే తృప్తిపొందుచున్నాడు రాజ్యమునగల కర్మాగారములలో 65 మాత్రమే తెలుగు ప్రాంతమున నున్నవి వీనిలో 10 హైద్రాబాదు పట్టణములోనివే కర్మశాల యజమానులు సాధారణముగా పారసీలో తురకలో అయి వుందురు చర్మపు పనులలోను నేత పనులలోను ముందంజ వేయువారు సాధారణముగా తురకలే నాగరికత గలదిగా నెంచబడు హైద్రాబాదు పట్టణమున సైతము పందుకొలది మహారాష్ట్ర బ్రాహ్మణులు వర్తక వ్యాపారము సమర్థతతో నిర్వహించుచుండ, తెలుగు బ్రాహ్మణుడు వర్తకము తనకు అవమానకరమగు వృత్తియని ఇంకను భావించుచునే యున్నాడు ఎనిమిది జిల్లాల వైశ్యసముదాయ యీ తెలుగు దేశమందు, రాజధాని నగరమందైనను, ఒక బ్రహ్మసమాజముగాని, పార్థన సమాజముగాని లేదు హైద్రాబాదు సందుకటియు సికింద్రాబాదు సందుకటియు మొత్తము రెండు ఆర్యసమాజములు కలవు కాని అవి చేయుపని మిక్కిలి అల్పము అవి యైనను పట్టణము దాటి అవలికి బోయినట్లు లేదు సంఘటిత సంస్కారోద్యమములు ఇంకను ఇచ్చటి వారి కన్నులను విప్పలేదు ఈ రాష్ట్రమున చదువుకొనిన వారి సంఖ్య వేయింటికి 28 మందికంటె మించలేదు తెలుగుదేశమున మాధ్యమిక పాఠశాలల సంఖ్య 18 హైద్రాబాదులోని కళాశాలలయందు నేటివరకును ఎఫ్ ఏ, బి ఏ పరీక్షలలో గడతేరిన వారిలో తెలుగువారి సంఖ్య అత్యల్పము

పారిశ్రామిక విద్యాలయములందును తెలుగువారు సామాన్యముగా గానరారు బ్రిటిష్ ఆంధ్రదేశములో లేని చిక్కులు ఈ రాజ్యమువారి నెదుర్కొనుచున్నది అదేదన అచ్చట ఇంగ్లీషు దాంతో దేశభాష, ఈరెండే కామని యున్నవి ఇచ్చట ఆరెంటతోటాటు ఉర్దూ కూడ వచ్చినదే గాని పని సాగదు ఆరంభ విద్య తెలుగున నేర్పు పాఠశాలలు చాల గ్రామములలో నున్నవి కాని అంతమాత్రాన జనులకు లభించు జ్ఞానము శూన్యము మాధ్యమిక పాఠశాలలలో తెలుగు రెండవ భాషగా మాత్రము చదువ వీలున్నది హైద్రాబాదు కళాశాలలో తెలుగు బోధించు యేర్పాటులు కలవు కాని దానివలన లాభము తక్కువ ఈ రాజ్యము వారు ఉర్దూనో, ఫార్సీనో రెండవ భాషగా తీసికొన గోరుదురు మాధ్యమిక విద్యా పరీక్షలలో తెలుగు రెండవ భాషగా తీసికొనువారి సంఖ్య దినదినము నన్నగిల్లుచున్నది ప్రాత పద్ధతిని సంస్కృతము నందును, ఆంధ్రము నందును కొంత పాండిత్యము కలవారు కొందరు అక్కడక్కడ ముఖ్యముగా వరంగల్లు కరీంనగరము, నల్లగొండ జిల్లాలలో నున్నారు కాని వారు ఏ మూలనో కూర్చుండి యకగానములలో, వారికథలనో శతకములనో వ్రాసికొని బ్రతుకవలసిన వారై యున్నారు ఈ రాజ్యములోని తెలుగు భాషకు, ఉత్తరమునను కొంతవరకు పశ్చిమమున మహారాష్ట్ర భాషతోను, కొంత పశ్చిమమునను దక్షిణమునను కన్నడ భాషతోను సమ్మేళనము కలుగుచున్నది తక్కిన యన్ని భాగములలోను అందు ముఖ్యముగా పట్టణములందు ఉర్దూ భాషా సంపర్కము పడజాలనివై యున్నది ఈ కారణము వలన పైన జెప్పిన ప్రాంతముల వారి ఆచారములందు వచనలో వారి భాషయందు కూడ ఎన్నియో మార్పులు వాటిల్లినవి అదిలాబాదు నిజామాబాదు ప్రాంతములందు వసించువారు సంభాషించు నప్పుడు మహారాష్ట్ర భాషలోని శబ్దములను వాని యపభ్రంశ స్వరూపములను తరుచుగా వచ్చుచున్నవి మహబూబునగరపు తుది భాగములోను, అత్రాపుల్లా యొక్క పశ్చిమ భాగములోను నివసించు వారి భాష కర్ణాటక సంపర్కము వలన కన్నడభాషా శబ్దములతో నిండి యుండును ఇక ఉర్దూ తేటి కలయిక వలన తెలుగు భాషకు కలిగిన దురవస్థ ఇట్టిదని చెప్పుట కష్టము ఇది 1922 ప్రాంతమున హైద్రాబాదులోని తెలుగువారియొక్క సంస్కృతిని చక్కగా చిత్రించుచున్నది కీ॥ శే॥ సురవరం ప్రతాపరెడ్డి గారి ఆంధ్రుల సాంఘిక చరిత్రలో " మునస్మాను ప్రభువులో, గోలకొండ సుల్తానులో ఒక్క ఇబ్రాహాం కుతుబ్షాహీయు, అతని యుద్యోగి యగు అమీను ఖానున్ను తెలుగు భాషను పోషించిరి అసఫ్జాహీవంశము వారు తెలుగు నాదరించకపోగా దాని విఘాతముకే కల్పించిన పారశీ తెలుగుదేశాన్ని పాలించిన యీ కుతుబ్షా అసఫ్జా వంశాలవల్ల తెలుగుభాష కేమిన్నీ నపాయము కలుగలేదు ఇంగ్లీషు పరిపాలనలో ఇంగ్లీషు ప్రభుత్వము దేశములోని తాటాకు గ్రంథాలను సేకరించి మద్రాసులోని ప్రాచ్య లిఖిత పుస్తకాలయమును స్థాపించి అందు వాటినుండి అంతరించిపోనున్న బహుగ్రంథాలను రక్షించిరి పలువురు ఇంగ్లీషు వారు మన భాషను నేర్చుకొనిరి అందు బ్రౌన్ ముఖ్యుడు కుతుబ్షాహీను, ఆసఫజాహీను అందరిని ఒక ప్రక్కబెట్టి బ్రౌన్ దొర నొకదిక్కునపెట్టి తూచిన బ్రౌన్ దిక్కే త్రాసు ముల్లు నూనును " అని తెలిపినారు ఈ పరిస్థితులు తెలంగాణములోని ప్రత్యేక స్థితిని సూచించుచున్నవి

బ్రిటిష్ ఆంధ్రములో సంస్కృతి పునరుజ్జీవనానికి దొరికిన అవకాశాలు తెలంగాణములో బొత్తిగా లేకుండెను హైద్రాబాదు ప్రజల హృదయాలలో దేశ స్వాతంత్ర్యభేరులు 1857,వ ప్రాంతమునుండె అంకురించి యుండెనని భారత స్వతంత్ర్యోద్యమ రచనకై సేకరింపబడుచున్న వివరాల వలన అవగత మగుచున్నది అందుచేతనే కాబోలు, అసఫ్‌జాహీ ప్రభుత్వము ప్రాథమిక స్వత్వాలను హైద్రాబాదు ప్రజలకు సంపూర్ణముగా నిరాకరించినది ఇంగ్లీషువారు ఇండియాలో ఏమి చేసినప్పటికిని విద్యావ్యాప్తికై జరిగిన కృషిని నిరోధించలేదు సారస్వత సభలకు బ్రిటిషు ప్రభుత్వము ప్రతిబంధకములను కల్పించలేదు బ్రిటిషు ఇండియాలో రాజకీయాలతో సంబంధములేని సారస్వత కృషి జరుగుటకు కావలసినంత యవకాశము దొరికినది అందుచేత కేవల సారస్వతోపాసకులైన వారి కృషి నిరంతరాయముగా జరిగినదనియే చెప్పవలయును ఆంధ్ర కాంధ్రవాఙ్మయ నిర్మాతలైన వీరేశలింగం ప్రభృతుల జీవితాలు ఇందుకు నిదర్శనములు సర్కారు జిల్లాలో సారస్వత సేవకు తమ జీవితాలను అంకితము జేసిన మహాశయులలో అత్యధిక సంఖ్యాకులు రాజకీయాలతో ప్రమేయము కలిగించుకోలేదు అందువలన అచ్చట రాజకీయ కార్యకర్తలు సారస్వతోపాసకులు విడివిడిగా కృషిజేయుట జరిగినది కాని తెలంగాణములో ఇది సాధ్యముగాని సంభవముగాని కాలేదు ఇక్కడి ప్రజల మాతృభాషను అణచివేయుటయే అప్పటి ప్రభుత్వము యొక్క ముఖ్యోద్దేశమై యుండెను కేవల సారస్వతోద్యమము, అనుమాటకు అవకాశములేని పరిస్థితులను ఇక్కడి ప్రభుత్వము కలిగించినది గ్రంథాలయాల స్థాపనయే బహు దుష్కర కార్యముగా నుండెను వీని నిర్వహణ బాధ్యతను వహించిన కార్యకర్తలు ఎన్నియో యిబ్బందులకు గురిచేయబడిరి సారస్వత సమావేశాలైన గూడ అనేక విధాలైన నిర్బంధాలు ప్రయోగింపబడియుండెను ప్రజల మాతృభాషను వ్యాప్తికి ఏ కొంచెము అవకాశమిచ్చినప్పటికిని అందుపల్ల స్వతంత్ర భావాలు వ్యాప్తిజెంది రాజకీయముగా తమ కొంప మునిగిపోవునను దృఢనిశ్చయముతో కవి సమ్మేళనాలు, సారస్వత సభలయెడ గూడ ఇక్కడి ప్రభుత్వము నిర్బంధ నిధానము ననుసరించినది ఏ చిన్న సమావేశము చేయదలచినప్పటికిని ప్రభుత్వముయొక్క అనుమతి అవసరమై యుండెను ఈ అనుమతి మిక్కిలి దుర్లభమై యుండెను ఈ వాగ్బంధన శాసనముయొక్క పైశాచిక తాండవము వలన రాజకీయ కార్యకర్తలు, సారస్వతోపాసకులు విడివిడి వర్గాలుగానైన చీలిపోయి పనిచేయు నవకాశమైనను దొరకలేదిక్కడ సమావేశ స్వాతంత్ర్యము వాక్స్వాతంత్ర్యము, రచనాస్వాతంత్ర్యము హైదరాబాదీయు లందరియొక్క ముఖ్యాశయమై యుండెను ఈ యాశయముకొరకై ప్రతివారును కృషి చేయుచుండిరి ఈ కృషి ప్రభావము సారస్వత రంగమున గూడ ప్రత్యక్ష మగుచున్నది!

హైద్రాబాదులోని ఊరూర సంస్కృతాంధ్ర పండితులున్నప్పటికి, వారు పరస్పరము సమావేశమై బాహ్యప్రపంచముతో సంబంధము కలిగించుకొనవకాశము లేకుండెను మదరాసు విశ్వవిద్యాలయమున ప్రాంతీయ భాషలకు స్థానమీయబడినందు వలన బ్రిటిషు ఇండియాలోని ఆంగ్ల విద్యాధికులకు తమ మాతృభాషలతో పరిచయ మేర్పడియుండెను హైద్రాబాదు రాష్ట్రమున రాజభాష ఉరుదూ; విద్యావిధాన మంతయు ప్రాథమిక తరగతుల నుండి విశ్వవిద్యాలయ తరగతుల వరకు ఉరుదూ ద్వారా జరుపుచు యే యితర రాష్ట్రములో లేని క్రొత్త విద్యాపద్ధతి హైద్రాబాదు ప్రజల నెత్తిమీద రుద్దబడినది ఉద్యోగములు మొదలైన ప్రభుత్వ కరుణాకటాక్షములు గూడ నూటికి తొమ్మిదిమందికి అల్పసంఖ్యాకులమీదనే ప్రసరించినందు వలన ఉరుదూ ద్వారా నైనను ఉన్నత విద్య నభ్యసించ వలెనను ఆపేక్ష ప్రజలలో కలుగలేదు ఇందుకుతోడు ప్రజాసామాన్యముయొక్క ఆర్థిక దారిద్ర్యమును వృద్ధి చేసినది ఈ విధముగా సమస్త భారత మహాసముద్రములో హైద్రాబాదు రాష్ట్ర మొక ప్రత్యేక ద్వీపముగా సిద్ధమై అందు నివసించు ప్రజలను నాగరక ప్రపంచము నుండి వేరు చేసినది తత్ఫలితముగా గత శతాబ్దాంతము నుండి ఈ శతాబ్దాంతము వరకు హైద్రాబాదులోని కొద్దిమంది విద్యావంతులలో రెండు ప్రస్ఫుటమైన వర్గాలేర్పడి యుండెను పల్లెటూళ్ళలో గ్రామవాసైన్యమునకు గురియై కృశించుచుండిన సంస్కృత పండితులు ఆంధ్ర కవులు మొదటి వర్గము ప్రభుత్వ వ్యవహారాల కొరకు కొలదియో గొప్పయో ఉరుదూ భాషాప్రావీణ్యము, దానికతోడు ఫార్సీభాషా పరిచయమును అలవరచుకొన్న లౌకికులు రెండవ వర్గము

ఈ సందర్భమున ఇంకొక ముఖ్య విషయము గూడ గమనించవలెను ఆంగ్లభాష ఒక మహాసముద్రము వంటిది ప్రపంచ విజ్ఞాన భాండారమునకు ప్రవేశము కలుగచేయు తాళముచెవి ఆంగ్లభాష పాఠకుల సుప్రజితులనుజేయు సామర్థ్యము ఆంగ్లభాషకు కలదు కాని ఉరుదూ భాష ఇట్టిది కాదు ఉరుదూ వయఃపరిమాణము మూడు నుండి నాలుగు పందల సంవత్సరాలకు మించియుండదు ఉరుదూ కవిత్వము గోలకొండ, బిజాపూర్ రాజధానులందు పదహారవ శతాబ్దము యొక్క చివరను, పదిహేడవ శతాబ్దియొక్క ఆది యందును ప్రారంభమైనది ఉరుదూ సారస్వతమునకు శృంగార కవిత్వము, ప్రబంధ పోకడ సూఫీతత్వ ప్రతిపాదితమైన సాహిత్యము ప్రధాన లక్షణములు కావున ఈ ఉరుదూ సారస్వతమునకు పరిశీలకు ఆంగ్లభాష వలె ఉత్తేజితులను జేసి విజ్ఞానం ప్రసాదించు సామర్థ్యము లేకుండు వలన ఇది చెప్పదగిన గొప్ప పరిణామాలను ప్రాంతీయుభాషలలో కలుగజేయలేకపోయింది హైద్రాబాదు రాష్ట్రములోని తెలుగుసీమవంక తమ దృష్టిని సారించి ఆధునిక యుగమున ఇక్కడి సారస్వతోద్యమమునకు నిదర్శనమైన పునాదులు వేసినవారు స్థానీయ శ్రీ కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారు శ్రీ వేంకట లక్ష్మణరావుగారు మహారాష్ట్ర దేశములోను, భాషలోను గాఢమైన సంబంధము పరిచయము కలిగిన విద్వన్మణులు చరిత్ర పరిశోధన విజ్ఞాన ప్రచారము వారి ఆశయాలై యుండెను ఈ ప్రత్యేక ఆశయాలు కలిగిన లక్ష్మణరావుగారు తెలంగాణ క్షేత్రములో నాటిన సౌహార్ద్య వృక్షము దానికి అనుగుణమైన ఫలములనే లభింపచేసినది ఈ శతాబ్దారంభమున వారు హైద్రాబాదు రాష్ట్రము నందు గ్రంథాలయోద్యమ రూపమున భాషాప్రచారము ప్రారంభించిరి హైద్రాబాదులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం 1901 హనుమకొండలోని రాజరాజేశ్వర భాషానిలయము, 1904, ల స్థాపనకు లక్ష్మణరావుగారి కృషి ప్రోత్సాహములే ముఖ్య కారణములు లక్ష్మణరావుగారు తమ విజ్ఞానచంద్రికా గ్రంథమండలిని 1900 వ సంవత్సరముననే స్థాపించిరి ఈ గ్రంథమండలి మొదటి నాలుగు ప్రచురణములు హైద్రాబాదు నుండియే వెలువడినవి

ప్రతి జిల్లాకొక వైద్య ఆరోగ్య యూనిటు

ఈ సంవత్సరమే ప్రభుత్వంచే ఏర్పాటు

హైద్రాబాద్, అక్టో 29

ఈ సంవత్సరం మన రాష్ట్రంలో ఎక్కువగా 10 వైద్య ఆరోగ్య యూనిట్లువడియందబడుతాయి ప్రతిజిల్లాకు ఈ వైద్యయూనిట్ ఒకటి ఉంటుంది

రెండవ పంచవర్ష ప్రణాళికింద రాష్ట్రమంతటా వివిధ దశలలో వైద్య ఆరోగ్య యూనిట్లు నెలకొల్పబడుతాయి భవిష్యత్తులో ఆరోగ్య అభివృద్ధి కార్యక్రమాలలో ఈ పథకానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వబడింది

ఈ పథకం ప్రకారం ఆరోగ్య యూనిట్లు వ్యాధినిరోధక నివారణ ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తాయి ప్రతియూనిటు 6 లేక 7 మైళ్ల వ్యాసార్థ దూరంలోని 25 - 30 గ్రామాలకు సేవచేస్తుంది దీనివల్ల 25000 మంది ప్రజలకు వైద్యసహాయం లభిస్తుంది

ఈ ఆరోగ్య యూనిట్ల ముఖ్య విధులేమంటే జిల్లాల్లోను, గ్రామాలలోను సులభంగా వైద్య సహాయం లభిస్తుంది అంబులెన్సు సర్వీసు నెలకొల్పబడుతుంది అంటు వ్యాధులను అరికట్టడం, ప్రసూతి, శిశుసంక్షేమ సర్వీసులు ఏర్పాటు చేయడం, గ్రామీణ దాయాలకు శిక్షణ ఇవ్వడం, పారిశుద్ధ్యపు ఏర్పాట్లు అంటే నీటి సరఫరా, మురుగు నీటి కాలువల ఏర్పాట్లుచేయడం ఆరోగ్యానికి సంబంధించిన లెక్కలు, భోగట్టా సేకరించడం, ప్రజలలో ఆరోగ్యవిద్యను ప్రచారంలోకి తీసుకొనిరావడం ఈ ముఖ్యమైన కార్యక్రమాలు జరుపబడుతాయి

ప్రజారోగ్య చర్యలు గైకొనుటకును, వైద్య సహాయం చేయుటకును వైద్యాధికారులక్రింద ఒక ఆంబులెన్సు ఉంటుంది గ్రామాలలో పర్యటించుటకు వారిక్రింద ఒక జీప్ కారు కూడా ఉంటుంది ఆంబులెన్సు జీప్‌లో ప్రమాదకరమైన కేసులు చిన్న ఆసుపత్రికిగాని లేక జిల్లాఆసుపత్రికి గాని చేర్చివేయబడుతాయి వైద్యాధికారులు రోగులను సదా పరిశీలించవలసివచ్చినట్లయితే సాధారణరోగాల కొరకు 6 మంచములు ప్రసూతికేసుల కొరకు 6 మంచములు ఏర్పాటుచేయబడుతాయి ప్రసవానికి సంబంధించిన కేసులు రోగుల ఇండ్లలోనే చికిత్స చేయబడుతాయి

తాలూకా ఆసుపత్రులలోవుండే మామూలు ఉద్యోగ సిబ్బందిగాక, ప్రతియూనిటు క్రింద అదనంగా ఒక హెల్తు ఇనస్పెక్టరు ఒక హెల్తు విజిటర్, ఒక మంత్రసాని, ఇద్దరు దాయాలు ఉంటారు నాలుగు ప్రసూతి ఉప కేంద్రములు కూడా వుంటాయి ఇవన్నీ యోగ్యతగల ఒక మంత్రసాని అధ్వర్యం క్రింద వుంటాయి ఈ ఉపకేంద్రములలో ప్రసూతి, శిశు ఆరోగ్యసేవలు జరుపబడడమేకాక, గ్రామీణ దాయాలకు శిక్షణకూడా ఇవ్వబడుతుంది ప్రతి ఉపకేంద్రం 6 నుంచి 8 గ్రామాలకు సేవచేస్తుంది

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ

కరీంనగరంలో పదవ వార్షికోత్సవం

కరీంనగర్, అక్టోబర్ 30

స్థానిక తీర్ అందాజ్ టాకీస్‌లో ఇటీవల ఆహార వ్యవసాయ సంస్థ పదవ వార్షికోత్సవం జరిగినది కరీంనగర్ జిల్లాలోని అన్ని తాలూకాల అభ్యుదయపథగాములగు రైతులు పలువురు ఇతరులు గూడా ఈవార్షికోత్సవంలో పాల్గొన్నారు ఈసందర్భంలో ఆహార వ్యవసాయ స్టాల్ ఒకటి ఏర్పరచ బడినది

వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈ వార్షికోత్సవంలో ప్రసంగించారు ఈ సంస్థవల్ల కలుగుతున్న ప్రయోజనాల వివరించారు వ్యవసాయ విజ్ఞాన ప్రచారానికి ఈ రంగంలో సాంకేతిక సంబంధంగా పరిశోధనలు జరుపుటకు దోహదమిచ్చే ప్రపంచ సంస్థ ఇదేనని వివరించారు

ఈ తుక్కారావు ప్రపంచఆహార వ్యవసాయసంస్థ ఒక సమష్టి కుటుంబంలాంటిదని ఇందు నానా జాతులు సభ్యత్వాన్ని కలిగి ఉన్నవని ఆదర్శయతంగా ఇది పనిచేస్తున్నదని వివరించారు ఒక గ్రామం రైతులు పరిసర గ్రామంతో సహకరించి, పరస్పర అభివృద్ధి వ్యవసాయ ఉత్పత్తుల హెచ్చింపులకు దోహదమిస్తాయని సలహా ఇచ్చారు

(ఎ ఎన్ ఎస్)

అరటితోటల పెంపకం

శ్రీ వాడపల్లి మురహరిరావు

హిందూదేశములో కదళీవనములను ఎరుగనివారుండరు మామిడిపళ్ళవలెనే అరటిపళ్ళుకూడా బీదలకు ధనవంతులకు సమానముగా అందుబాటులో ఉన్నపళ్ళు అరటి చెట్టులో ఎభాగమును వృథాపోదు ఉష్ణదేశమునకు చాలా అనుకూలమైన యీకదళీవనములు, సముద్ర తీర ప్రదేశములలోనే కాక హైద్రాబాదు ప్రాంతములలోకూడ చాలా లాభదాయకముగా పెంచవచ్చును 100 అంగుళముల వానవరకు యీ తోటలు భరించును నీరు, ఎరువు, ఎండనేడి, వెలుతురు ఈమొక్కలు విరివిగా కోరును అరటిచెట్లలో ఒక గొప్పసొగసుకలదు అందము, మనశ్శాంతి కలుగజేయు కల్పవృక్షము యీకదళీవృక్షము సంవత్సరము పొడుగునా, అన్నిఋతువులయందు, అన్ని కాలములయందు అరటిపళ్ళు, కాయలు దొరకును

అరటులలో 150రకములకలవు అందు తెలుగుదేశములలో బత్తీస, బాంత, అమృతపాణి, కర్పూరచక్రకేళి, చక్రకేళి పచ్చఅరటి, వామనఅరటి చాలాప్రశస్తములైనవి ఒకఎకరం అరటితోటగల కుటుంబమునకు సంవత్సరంపొడుగునా కూర, కాయ, ఆకు, పండు తనఇంటికి సమృద్ధిగా వచ్చుచు, ప్రతినిత్యము యీకాయల అమ్మకముద్వారా ద్రవ్యము చేకూరును ఈ చెట్లనుకొట్టనప్పుడు, అరటిపువ్వు పూచ నేర్పరులైనవారు పీతకరమైన కూర తయారు చేసుకొనెదరు అరటికాయ, పువ్వు వాతహరము అరటిపూచ చలవచేసి మేహశాంతి చేయును అరటిఆకులు భోజనము చేయుటకు శుభకార్యములలో బాగుగావాడబడును ఇంతపుపయోగమన పర్ణించుటకు అలవికానివి కదళీవనములు తూర్పు గోదావరిజిల్లా పశ్చిమ గోదావరిజిల్లాలోను అరటితోటలు బాగుగా వృద్ధిలోనికివచ్చినవి ఆర్జేలపర్ణి, నాందేడు, నిజామాబాద్ జిల్లాలలో యీతోటలు కానవచ్చుచున్నవి యిచ్చట పెంచబడు పొట్టిజాతి పచ్చఅరటిచెట్లు వామనకేళి పచ్చ అరటిచెట్లని చెప్పబడును మనరాష్ట్రంలో ఈచెట్లు బాగుగా పెరుగును

కూరకు, పండుకు సమానముగా ఉపయోగపడు యీఫలం హిందూదేశములోనే కాక జపాను, ఈజిప్టు నేపాలు, తూర్పు ఆఫ్రికా కేరళ దీవులు, వెస్టు ఇండీసు, మధ్యఅమెరికా, గయానా, బ్రెజీలు క్వీన్సులెండు వగైరా అన్నిదేశములలో యీతోటలు, విరివిగా పెంచబడుచున్నవి అందు ముఖ్యముగా మనదేశము దీనికిపుట్టిల్లు వాన అధికముగాగల మలబారు మైసూరు ప్రాంతములలోని మలనాడుప్రాంతము ఈతోటలకు కొరవలేదు బెంగాలు మొదలు- రామేశ్వరమువరకు రామేశ్వరము మొదలు బొంబాయి వరకు యీవనములు లక్షలప్రజలకు పని అన్నము కలుగచేయుచున్నవి వర్షాధారముగా కొండజాతి ఫలములు, పలనీ ప్రాంతములలో సింహాచలపు కొండమీద ఎడెన్సీ ప్రాంతములలో యీతోటలు తేలికగా పెంచబడుచున్నవి మలబారులో ఈకాయనుకోసి ముక్కలు, ముక్కలుగా చేసి కొబ్బరినూనెలోనేయించి అరటిబిస్కెట్లుగా అమ్మెదరు కొన్నిరకముల చిన్నపళ్ళను వేడినీటిలో పికి పిల్లలకు ఆహారముగా యిచ్చెదరు రుచికి వెనుదీయక దేహమునోవకక్కగా పోషించు ఈవందును, కాయను దాక్షిణాత్యులు ఎన్నడునుమరువరు నేంద్రన్, లూవన్, అరిపూవన్ వగైరా ఫలజాతులు ఎంతియో ప్రద్ధికెక్కినవి గంగా, సింధు మైదానములలో యీపళ్ళు విరివిగా కానవచ్చును రాజులవద్దను నిమ్మపండు బీరువద్దను అరటిపండు తీసుకొని నెత్తిపై తమలపాకులు, పసుపుకుంకుమ, అరటిపళ్ళు సమస్త శుభసమయములలో వుపయోగించుట మన నాగరికత చిహ్నము పోకతోటలలోపరిచేల గట్లమీద, కోనసీమన, టాంజాయి జిల్లాలోను ఈచెట్లు బహు లాభదాయకముగా పెంచబడుచున్నవి

యిట్టి లాభదాయకమైన తోటలకు నీరు చాలా అవసరముకనుక, నిజాంసాగరు ప్రాజెక్టుక్రింద, తెదితర నూతనప్రాజెక్టులక్రింద విరివిగా పెంచుటకు, వృద్ధిచేయుటకు

బి. యు. కోన్ పాలిషర్లు

కోన్ పాలిషరులో



బియ్యం ఆవనూనె తెల్లని పాలిషు వచ్చును

వివరములకు -

చోడే అప్పారావు

యి. గిరిగు వర్క్సు

పాట్బాక్సు నెం 8

కాకినాడ

పాఖాలతాలూకాలో ఉపమంత్రి రాజలింగంపర్యటన

నర్సంపేట, అక్టోబర్ 29

23 వ తేది ఉదయం పది గంటలకు హైద్రాబాదు ఉపమంత్రి శ్రీ యం యస్ రాజలింగం గారు పాఖాల్ తాలూకాలో ఎర్రటిండ దానికి నర్సంపేట ట్రావెలింగ బంగ్లాకు చేరుకున్నారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు కొమరయ్యగారు, కార్యదర్శి రంగారావు గారు, తాలూకా ప్రముఖులైన శ్రీయతులు యేపూరులక్ష్మారెడ్డి పెండంకిష్టయ్య గార్లతోపాటు తదితర గ్రామ పెద్దలు స్వాగతమిచ్చారు నర్సంపేట తహసీల్దారు ఉపమంత్రిని పూలామాలాలంకృతులను చేశారు, ఉపమంత్రి వెంట శ్రీ భండారు చంద్రమౌళీశ్వర్రావు, జిల్లాఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాన్ఖాన్ గారలు వచ్చారు ఉపమంత్రి ఉదయం పాఖాలచెరువు కాల్వలపరిశీలించేందుకు గాను బయలు దేరారు ఇక్కడ ఒక క్రాసింగు కెనాలునుత్రవ్వి పాఖాల్ చెరువునుండివచ్చే మెట్టకాల్వఅయిన నంగెం కాల్వ క్రింది ఆయకట్టునంతటిని పల్లపు తూముక్రిందికి పారుదల చేయించాలని ప్రజలు ఉపమంత్రిని చాలాసార్లు కోరియున్నందునదాన్ని పరిశీలింపడానికి ఆయన ఈ ప్రాంతాలకు వచ్చారు కాగ్రెసింగుకెనాలు తీయవలసిన ప్రదేశాన్ని జిల్లా ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లో పాటు ఉపమంత్రి శ్రద్ధగా పరిశీలించారు

తరువాత కానాపుర ప్రజల కోరికపై, ఘోరున వర్షము కురుస్తున్నప్పటికి లెక్కచేయకుండామూడుమైళ్ళు కొంతదూరం నడచి, మరికొంతదూరం బండిమీదా పయనించి కానాపురం చేరుకొన్నారు ఈ కానాపుర ప్రజలందరి జీవితాలూ సంగెం కాల్వమీద ఆధారపడి ఉన్నాయి సంగెం కాల్వక్రిందే వీరి భూములు సాగు కావాలె దాన్ని పల్లపు కాల్వగా మారుస్తే తప్ప ఆ గ్రామ ప్రజల ఇబ్బందులన్నీ పరిహారం గావు గ్రామ ప్రజలందరూ వ్యవసాయదారులే క్రొత్తగా భూములను వ్యవసాయానికి తెచ్చి వాటిమీద బ్రతుకుతున్నవారే వీరితోపాటు శ్రీయతులు చంద్రమౌళీశ్వరరావు, యేపూరు లక్ష్మారెడ్డిగారలే కాక జిల్లా ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గూడా వచ్చారు సాయంకాలం ఐదుగంటలకు కానాపురంలో ప్రత్యేకంగా ఎర్పరచబడిన సమావేశ స్థలంలో, శ్రీ యేపూరు లక్ష్మారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన ఒహిరంగ సభలో ఉపమంత్రి ఉపన్యసించారు ఉపమంత్రికి కానాపురపు ప్రజల తరఫున శ్రీరెడ్డి పెదవెంకటరెడ్డిగారు సన్మానపత్రం సమర్పించారు శ్రీలక్ష్మారెడ్డిగారు మాట్లాడుతూ సంగెం కాల్వ పునర్నిర్మాణానికి సర్వసంపూర్ణసహకారము ఇచ్చుటకు యెల్లప్పుడు తాను సిద్ధంగా వున్నానని తెలిపారు శ్రీచంద్రమౌళీశ్వరరావుగారు మాట్లాడుతూ గ్రామీణ సమస్యలను ప్రశాంతంగా ఐక్యతతో పరిష్కరించుకోవలసిందిగానలహాలిస్తూ ప్రజానీకానికిజీవిత సమస్యగా పరిణమించిన సంగెం కాల్వను పల్లపు కాల్వగా మార్చే స్కీమును ప్రభుత్వం విధిగాస్వీకరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు జిల్లా భారతసేవక సమాజం అధ్యక్షుడుగా తనకు చేతనైనంతా ఈ విషయంలో చేస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు ఉపమంత్రి మాట్లాడుతూ, సంగెం కాల్వ పునర్నిర్మాణం గురించి తమకున్న సాంఘికబాధకలను వివరిస్తూ తమకున్న అవకాశాలన్నిటినీ ఉపయోగించి ఈ కాల్వ నిర్మాణం గురించి సహాయం చేస్తానని చెబుతూ ఇందులోప్రజలబాధ్యత ముఖ్యంగా తాలూకా నాయకులైన శ్రీలక్ష్మారెడ్డిగారు పూర్తిగా బాధ్యత వహిస్తే తనపని చాలా సులువవుతుందని చెప్పారు సాయంకాలం ఎడు గంటలదాకా సాగిన ఈ సభ శ్రీ పెదవెంకటరెడ్డిగారి కృతజ్ఞతాభివందనలతో ముగిసింది తర్వాత అల్పాహారం ఎండు జరిగింది తరువాత ప్రయాణమై మళ్లీ నర్సంపేట చేరుకొని అక్కడ "నర్సంపేతతాలూకా వెనుకబడిన జాతులసంఘం" ప్రారంభోత్సవం జరిపి రాత్రి పదిగంటలకు వరంగల్లుకు వెళ్ళిపోయారు

గోలకొండగ్రంథాలయం

శ్రీ భగవన్నుతి కీర్తనలు - వెల 1 0 0

గ్రంథకర్త శ్రీ గారిశెట్టి సత్యనారాయణ ప్రతులు దొరుకుస్థలం శ్రీ రేణుకుంట్ల రామయ్యగారు గుంట్రాతిపుడుగు మానుకోట తాలూకా వరంగల్ జిల్లా

ఆధ్యాత్మిక చింతనతగ్గి భౌతిక విషయాలకే ఎక్కువకాలం విని యోగింప బడుతున్న ఈ రోజులలో ఇట్టిరచనలు వెలువడటం బహు అరుదు భగవచ్చింతన, భక్తిభావం మనుష్యులలోని క్రోధం ఈర్ష్యమొదలగు దుర్గుణాల నశింపచేసి మళ్ళోనైర్మల్యానికి తోడ్పడి ఉత్తమ జీవితాన్ని ప్రసాదింప గలవు ఈ గ్రంథము నందు పద్యములు మరియు కీర్తనలు కలవు కీర్తనలు సంకీర్తనకు అనుకూలంగా రాగతాళ బద్ధముగా సంస్కరింపబడినవి భగవత్ భక్తులకు ఇటి గ్రంథములు అవశ్యపరనీయములు

పార్టి ఐక్యతను కాపాడండి - వె 0-6 0

పి ఎస్ పి నుండి రామ్మనోహర్ లోహియా వర్గం విడిపోయి సోషలిస్టు పార్టీగా రూపొందుతుండటం రాజకీయములందు ఆసక్తిగల పత్రికా పాఠకులు ఎరుగనిదికాదు పార్టిఐక్యత అవశ్యకతను విదితం చేస్తూ ప్రజాస్వామ్య సోషలిజ స్థాపనకై ఈ లఘుపుస్తకం వ్రాయబడినది ఆంధ్రప్రజాసోషలిస్టు పార్టీ వారి ప్రచురణఇది పి ఎస్ పి లో ఆంతరంగికంగా బయలుదేరిన సంక్షోభాన్ని ఇది వివరిస్తున్నది వలయువారు హెచ్ ఆర్ సూర్యదేవరబోస్ రోడు తెనాలికి వ్రాయవలెను

1 మణిహారము, 2 రత్నహారము, 3 ఆంధ్రులకథ, 4 అలావుద్దీన్ వింతలాంతరు ఒక్కొక్క దాని వెలరు 0-4 0

1 త్యాగమూర్తులు, 2 చిత్రకథలు, 3 బాలభక్తులు ఒక్కొక్క దాని వెలరు 0 5 0

ఇవి అన్నీ పిల్లలకు ఉపయుక్తములైన లఘుపుస్తకాలు చక్కని గెటప్, అందమైనముద్రణ, వలయు చిత్రములతో అచ్చువేయబడినవి ప్రకాశకులు - చందా నారాయణ శ్రేష్ఠి- సికింద్రాబాద్ లేక హైద్రాబాద్

పైవాటిలో చిత్రకథలు, బాలభక్తులు, త్యాగమూర్తులు అను మూడింటిని శ్రీ ఎల్ ఎన్ గుప్త రచించారు ఆంధ్రులకథ, అలావుద్దీన్ వింతలాంతరు శ్రీ దివాకర్ల వేంకటావధానిగారిచే మణిహారము రత్నహారము బూరెల సత్యనారాయణ మూర్తిగారిచే వ్రాయబడినవి

పిల్లలు మంచి గుణగణములను సౌశీల్యమును అలవరచు కొనుటకు ఉత్తమమైన నీతికథలు వీరుల చరిత్రలు అవసరము రచనలు సుష్టైన శైలిలో సులభముగా బాలురకు బోధపడునటుల ఉండవలెను ఇట్టి ప్రధాన ఆశయముతోనే ఈ బాలసాహిత్యము సృష్టింపబడినది తెలుగులో గల బాలసాహిత్యపు కొరతనుతీర్చుటకై గ్రంథప్రకాశకులు ఇట్టి పుస్తకములు ప్రచురించుట ప్రశంసింపదగినది

దసరా ఊరేగింపుపై ముస్లింల రాళ్ళవర్షం

గోరఖ్పూర్, అక్టో 29

నిఖ్లాల్ వద్దగల మధురాబజార్ లోని దసరాఊరేగింపుపై రాళ్ళువేసినందులకు 21 మంది ముస్లింలను పోలీసులు అరుస్టుచేశారు

దసరా ఊరేగింపు ఆ వీధిగుండా జరగరాదని ఆముస్లింలు అభ్యంతరం చెప్పారట

తరువాత ఎరితి కుదుటబడింది

రేడియో

హైదరాబాదు

నవంబరు 1 మంగళవారం

411 0 మీటర్లు (730 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6 50 సుప్రభాత్ (రికా), 6 55 కార్యక్రమవివరణ, 7 00 తెలుగు వార్తలు 7-15 గాత్రసంగీతం 7 45 కన్నయాలాల్ భజన్, గీత్, 8 00 ఆంధ్ర వార్తలు, 8 15 ఫిల్మ్ సంగీతం, 8-30 సుమార్ పీస్సే ఖయాల్ గోపికావసంత్ (జపతాళ్), 8-45 కన్నయాలాల్ భజన్, గీత్, 9 00 ప్రసారసమాప్తి

మ॥ 12 30 భక్తిగీతాలు (రికా) 12 50 మధ్య వార్తలు, 1-00 దేశభక్తి గీతాలు (రికా), 1 0 గీతమాలిక (రికా), 1-50 తెలుగు వార్తలు, 2 00 ప్రసారసమాప్తి

3 45 పాఠశాలలకు (హిందీ-ఉర్దూ), 4- 5 మద్రాస్ 'ఎ' వలె, సా॥ 5 30 సుమార్ పీస్సే ఖయాల్ జైజ్ (తీన్ తాళ్), 5 40 కన్నయాలాల్ గీత్, భజన్, 6 00 మరాటీ కార్యక్రమము, 6 30 సరళ సంగీత్ (ఎ రి), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి విమలా పద్మనాభన్, 7 00 వార్తలు, 7 15 గ్రామసీమ పేరు సంక్షేమము నంజ వ్యాధి నిరోధము ప్రసంగము, ప్రగతి నివేదిక, వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 కవ్వాలి, 8 00 ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యములు నీటిపారుదల, విద్యుద్శక్తి ప్రసంగము 8 15 శ్రోతలఉత్తరాలకు జవాబులు 8- 0 గీతావళి విమలాపద్మనాభన్, 8 30 గాత్రసంగీతము, 9 00 ఆంధ్ర వార్తలు, 9 15 ఉర్దూ వార్తలు, 9 30 రండీ ఆగ్ నాటిక (ఉర్దూ) రచన అస్కిల్ అలీఖాన్ 9 55 వాద్యబృందం (రికా), 10 00 కుమార్ పీస్సే, 10 30 ప్రసారసమాప్తి

ప్రజా గ్రంథాలయాల చట్టం

సత్వరమే అమలుపరచబడాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 30

హైద్రాబాద్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యాన రాష్ట్ర విద్యామంత్రి గోపాల్ రావుఎక్బోటేకు ఒక మెమొరాండాన్ని అందచేస్తూ గ్రంథాలయ ఉద్యమ వ్యాపనకై హైద్రాబాద్ పబ్లిక్ లైబ్రరీస్ చట్టాన్ని సత్వరమే అమలు పరచవలసినదిగా కోరినది

ఈ మెమొరాండంలో ఇలా తెలుపబడినది

1955 జులై మొదటి తేదీనుండి హైద్రాబాద్ ప్రజా గ్రంథాలయాల చట్టం అమలులోనికి తేబడినది ఇదే తేదీనుండి పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ పబ్లిక్ లైబ్రరీల డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు రాష్ట్ర లైబ్రరీ కౌన్సిల్ను జిల్లాలలో లైబ్రరీ అధికారులను ఎర్పరచక పోవడంమూలంగా ఈ చట్టం ఇంకా అమలులోనికి రాలేదు అన్ని జిల్లాలలో ఇట్టి అధికారుల ఎర్పరచనిది స్టేట్ లైబ్రరీకౌన్సిల్ను ఎర్పరచుటకు వలనుపడదు ఈ పని పూర్తి అగుటకు ఎంతకాలము పట్టగలదో గ్రహింపలేకుండా ఉన్నాము ఈ చట్టం త్వరలో అమలులోనికి తేబడిన గ్రంథాలయ ఉద్యమం బాగా వ్యాప్తిలోనికి వచ్చి ప్రజలు లాభం పొందగలరని మాఅభిప్రాయం రాష్ట్రవిభజన ఈ చట్టం అమలుకు అడ్డంకి కాగూడదని కోరుతున్నాం ఎ ఎన్ ఎస్

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన

ప్రభుత్వకృషిని వెల్లడించే చిత్రాలు

న్యూఢిల్లీ, అక్టో 30

ప్రస్తుతం ఢిల్లీలో తెరువబడిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో 60 వేల దదరపు అడుగల శాలయందు భారతప్రభుత్వం దేశపు పెద్ద చిన్న పరిశ్రమలు రవాణా సౌకర్యాలు, కార్మిక సంక్షేమం ప్రభుత్వ వివిధశాఖలు చేస్తున్న కృషిని వెల్లడించే చిత్రములను సామగ్రిని వివరములను ప్రదర్శించినది

దేశపు ఆర్థిక జీవనంలో పబ్లిక్ విభాగపు పరిశ్రమలు వివరిస్తున్న పాత్ర నమోనాల పటములు ఇందు పెట్టబడినవి సిందీ ఎరువులఫ్యాక్టరీ చిత్తరంజన్ లైను ఇంజన్ల కర్మాగారం, పెరంబూర్ కోక్ ఫ్యాక్టరీ, డీసెల్ ఇంజన్ నౌకా జల విహార్ మొదలువాని నమోనాలు ఆకర్షకముగా ఉన్నాయి

(యు ఎ ఐ)

బొంబాయినగర మహారాష్ట్రులు

సంయుక్తమహారాష్ట్రంకొరకై కన్వెన్షన్

బొంబాయి, అక్టోబర్ 30

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటిలోని సంయుక్త మహారాష్ట్రమును కోరేవారు నవంబర్ 6 వ తేదీన సమావేశమై బొంబాయి నగరంలోని మహారాష్ట్రుల అభిప్రాయాన్ని కాంగ్రెస్ హైకమాండ్కు నివేదింపగలరు బొంబాయి రాష్ట్ర భవిష్యత్తు గూర్చి వీరు తమ అభిప్రాయాన్ని ప్రస్ఫుటం చేస్తారు

ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ ఘూర్ లాలే అధ్యక్షతన నిన్న సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్వాదులు సమావేశమై తీర్మానాలరచనకు ఒక కమిటిని డాక్టర్ వి వి గాంధి, డాక్టర్ టి ఆర్ నాత్వే, టి హెచ్ సోనావనేలతో ఎర్పరచారు ఈ సమావేశానికి జిల్లా తాలూకా కాంగ్రెస్ కమిటీల సభ్యులు రాష్ట్ర శాసన సభ్యులు హాజరయినారు

యు పి ఐ

నేటి రాత్రి — నేటి రాత్రి

ఎ. వి. యమ్. ప్రొడక్షన్స్

"శివ-భక్త"

తా॥ పద్మిని, షాహుమోదక్, మిస్రో, అనంతకుమార్

దర్శకత్వము హెచ్ ఎల్ ఎన్ సింహ.
సంగీతము చిత్రగుప్త

ప్యాలెస్ — మినర్వా

హైద్రాబాద్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 2 ఆటలు సా॥ 6-30, 9-30 గం॥

Trupix — కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్

నేటి రాత్రి — 4 వ సంయుక్త వారము. — నేటి రాత్రి

నేషనల్ ఆర్ట్స్ థియేటర్స్ వారి

'జయ సింహ'

(తెలుగు)

తారలు అంజలి, ఎన్ టి రామారావు, ఎస్ వి రంగారావు, రేలంగి

చిత్రా రహత్ మహల్

సికింద్రాబాదు — ముషీరాబాదు

చౌధరి — హనుమాన్

వరంగల్ — రాయ్ మార్

Trupix — చక్రమియా రిలీజ్

8 వ సంయుక్త వారము.

అన్నపూర్ణా వారి

'దొంగరాముడు'

దర్శకుడు కె. వి. రెడ్డి BSC (Hons)

తారాగణం సావిత్రి, నాగేశ్వరరావు, రేలంగి, సూర్యకాంతం, జమున, జగ్గయ్య, ఆర్ నాగేశ్వరరావు

సాగర్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

4 వ వారం మార్కండేయ — 2 వ వారం రమేష్

వరంగల్ — నిజామాబాదు

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్ (Cima) — ప్రతిరోజు సా॥ 6-0 మరియు 9-30 గం॥

జై మహాదేవ్ ప్రపంచమును, కల్లోలముల నుండి రక్షించిన దేవతల ప్రేమగాథ



కె పిక్చర్స్ వారి

"జైమహాదేవ్"

తారలు - నళినీజయవంత్, త్రిలోక్ కపూర్, మీనాక్షి, ఎస్ ఎన్ త్రిపాఠి, మహిపాల్, జీవన్

దర్శకత్వం రామ్చంద్రాఠాకూర్ సంగీతము మన్నాడె

తదుపరి మార్పు

అశోక్ — మనోహర్

హైద్రాబాదు — సికింద్రాబాదు

మెసర్స్ సుందర్ పిక్చర్ సర్క్యూట్ ద్వారా విడుదల

Trupix

12 వ సంయుక్త వారము.

ఆర్. కె. ఫిల్మ్స్ వారి "శ్రీ 420"

తా - రాజ్ కపూర్, నాదిర, నర్గిస్, నిమ్మి,

నిర్మాత దర్శకులు - రాజ్ కపూర్ — సంగీతము - శంకర్ జైకిషన్

దిల్ షాద్ — అజంతా

హైద్రాబాదు — సికింద్రాబాదు

ప్రతిరోజు 2 ఆటలు సా॥ 6-0, 9 30 గం॥

Cima — ఆండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్
ప్రకటన

నెం (17) తే 24-10-1955

హయిదరాబాదు (స) ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఫార్మకాలజి శాఖలో కెమిస్టు పదవికి దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ ప్రకటన రాబోవు ఖాళీకొరకు గ్రహింపదగినది ఈ పదవి గెజిటెడ్ హోదాయనుయినది మరియు వజ్రపాలుకూడ హయిదరాబాదు సివిల్ సర్వీస్ నిబంధనలకనుగుణంబడిన అభ్యర్థి ఒక సంవత్సరము ప్రొబేషనరుగా పనిచేయుచు ఆ పని పొందినతేదినుండి ఒక నెల గడువులోపల డ్యూటీలో ప్రవేశించి హయిదరాబాదు-(స) అఫ్‌జల్‌గంజ్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఫార్మకాలజీ శాఖలో పనిచేయవలెను నియమింపబడిన అభ్యర్థి ఒక నెల గడువులోపల డ్యూటీలో చేరని యెడల ఆ పని నిర్దుష్టపరచబడును ఎవేని ప్రత్యేక కారణములవలన ఈ గడువు పొడిగించబడును భారతజాతీయులు అర్హులు అయితే హయిదరాబాదు రాష్ట్రమున 15 సం॥ నిండినవారికి ప్రాముఖ్యం యివ్వబడును హయిదరాబాదు ప్రభుత్వమునుండి తొలగింపబడినవారు మరియు ప్రభుత్వోద్యోగులు నియమింపబడిన మరుసటి నెరవేర్చగలిగిన వారు అర్హులు

యోగ్యతలు – ఫార్మకాలజీలో ఎమ్ ఎస్ సి ప్యాసయి మరియు రిసెర్చి చేయగలిగి యుండవలెను

డ్యూటీలు – ఫార్మస్యూటికల్ కెమిస్ట్రియొక్క థీరి మరియు ప్రాక్టికల్ క్లాసులు నడపవలెను ఫార్మకాలజీ బోధనలో రీసెర్చి చేయవలెను

వేతనము – ఐ జి రు 250- 5)-15-370-375- ఇ బి 15 430-20-550

వయస్సు – 1 55 నవంబరు '8 వ తేదికి 30 సం॥ మించి యుండకూడదు

నోటు – గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము నిమ్న జాతులు, నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థుల వయస్సు విషయములోను, మరియు హయిదరాబాదు గవర్నమెంటు ఉద్యోగస్తుల వయస్సు విషయములోను రియాయతి ఉంటుంది

సూచనలుగల నిర్ణీత దరఖాస్తు ఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయవేళలయందు (ఉ॥ 10-0 గం॥ మొదలు 3 గంటల వరకు) ఐ జి నాయక్ అక్కౌంటు నగదుకట్టినదాని లేక మనియార్డరు ద్వారా పంపిన దాని పొందగలరు (వెల్కమ్ డాక్టర్, స్టాంపులు, అంగీకరింపబడవు) నియమిత ఫారములపై దరఖాస్తులు రు -/- లు కాన్సిస్టోస్ట్ ఆర్డరులో (నిమ్నజాతులు, నిమ్నతరగతులకు రు 0-8-0 లు మాత్రమే) ఈ కిందిచిరునామాకు పంపవలెను 195, సం॥ నవంబరు 2, వ తేదీ లోపల పంపవలెను

గవర్నమెంటు ఉద్యోగస్తులు తమ దరఖాస్తులను సరియైన మార్గము ద్వారా పంపవలెను ప్రభుత్వోద్యోగులు తమ స్వలాభము కొరకు నియమిత ఫారములపైన రెండు దరఖాస్తులు పంపవలెను ఒక దరఖాస్తు అవసరమైన డాక్యుమెంట్లతో సరియైన మార్గముద్వారా యిచ్చి సర్టిఫికేట్లు సరాసరి కమీషన్‌కు పంపవలెను మిగతా వివరములకు ఈ కిందివారితో సంప్రదించవలెను

కార్యదర్శి
పబ్లిక్ సర్వీస్ కమీషన్
పాసుండిస్ ప్రెస్కూల్, సోమాజిగూడ, హయిదరాబాదు-(స)-4

ఎల్లప్పుడు జ్ఞాపక ముంచుకొనండి
మీ దుస్తులను, శుభ్రముగను & నూతనముగను ఉంచుటకు ఒకేమార్గము గలదు
ది టిప్పిల్ వె
మీ డ్రైక్లీనింగ్ సమస్యను మేము పరిష్కరించగలము
50 % తగ్గింపు ధర ఈ రోజు మాత్రమే
ట్రిప్లెక్స్ డైయర్స్ అండ్ క్లీనర్స్
డ్రైక్లీనింగ్‌లో ప్రఖ్యాతిగాంచినది.
3161, కింగ్స్‌వే, సికింద్రాబాద్ ఫోన్ 7127
Trupix

ప్రతిరోజు మధ్యాహ్నం 2-15 గం॥
సోమవారం 31 నుండి 3 వ నవంబరు
"కన్యతల్లి" తా-నాగేశ్వర్రావు
డి వరలక్ష్మి
నంబియార్

తగ్గింపు ధరలతో.
కమల్ టాకీస్, (చాదర్‌ఘాట్) హైద్రాబాదు

Edited printed published by N NarothaM Reddy M A at the Golconda press for Golkonda publications Ltd Hyderabad

గ్రామ వార్తలు

పాల్వాయి గ్రెయిన్ బ్యాంకు

పాల్వాయి, అక్టోబర్ 30

దేవరకొండతాలూకా పాల్వాయి గ్రామము గ్రేన్ బేంకునభ శ్రీ కొండలరావు వకీలుగారి అధ్యక్షతన తేది 28-10-55 ఉదయము 8 గంటలకు చాలాఉత్సాహముతో జరుపబడినది ఇందులో శ్రీ వెంకట రామారావు తహసీల్దారుగారు శ్రీ కోట యిన్సిపెక్టరుగారు సుమారు (100) మంది సభ్యులు పాల్గొన్నారు సన్ 1955 కొరకు నదరు శ్రీ కొండలరావుగారు ప్రెసిడెంటుగా శ్రీ సత్యము గారు సెక్రటరీగా మరియు తర ('0) మంది సభ్యులుగా యెన్నుకోబడిరి అధ్యక్షులు వ తహసీల్దారుగారు వకోలు యిన్సిపెక్టరుగారు సహకార సంఘాల అభివృద్ధికొరకై ఉపన్యసించిరి గోదాము లో (83) పుట్లు ధాన్యము వున్నందుకు సంతోషపడిరి సుమారు (10) గంటలకు మహాసభ ముగింపనైనది.

తెలంగాణా రాష్ట్రానికి ఆహ్వానం

జనగామ, అక్టోబర్ 23

జనగాం పట్టణ కాంగ్రెసుకమిటీ సమావేశము (వర్కింగ్ కమిటి) అక్టోబరు 10వ తేదీన అధ్యక్షులగు శ్రీ రాగి నర్సింలుగారి అధ్యక్షతన జరిగిన తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు యతిరాజరావు కార్యకర్మి ఎం వెంకట్రాములుగారు పాల్గొన్నారు రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ వారి రిపోర్టును ఆహ్వానించుచు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రముకై కృషిచేసిన గౌ॥ డా। చెన్నారెడ్డి గారికి ధన్యవాదాలర్పించుచు తీర్మానించనైనది

మహబూబ్‌నగరం జిల్లా కాంగ్రెసు సమావేశం

మహబూబ్‌నగర్, అక్టో 28

మహబూబ్‌నగరం జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గం నవంబరు 1వ తేదీ ఉదయం 11గంటలకు డి సి సి కార్యాలయంలో సమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను పరిశీలిస్తుంది తాలూకా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఎం ఎల్ ఏ లు ఈసమావేశములో పాల్గొనడానికి ఆహ్వానించబడినారు

మానుకోట వార్తలు

మహబూబాబాద్, అక్టో 27

మానుకోట తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ది-13-10-55న జరిగినది ఇందు ఆర్గనైజేషన్ గురించి కార్యకర్తలు విపులముగ అభిప్రాయములు తెలిపిరి వర్కింగ్ కమిటీలో హర్యాన్‌వారిగా ఆర్గనైజేషన్ జరుగవలయునని తీర్మానించి ఈ సమావేశములో 40మంది కార్యకర్తలు పాల్గొనారి సాయంత్రం పబ్లిక్ మీటింగ్ జరుపబడినది శ్రీ కంకిపాటి రమణారావుగారి అధ్యక్షతలో శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు, శ్రీ గండేపల్లి సత్యనారాయణరావు, శ్రీ గండి మల్లికార్జున్ రావు, శ్రీజగన్నాథరెడ్డిగార్లు ప్రసంగించుచూ ప్రభుత్వంయెడల ప్రజలు దృఢవిశ్వాసముగా యుండి కాంగ్రెసును ప్రతిష్ఠావంతం గావింప గలరనియు, ప్రభుత్వములో మార్పులు జరుగుచున్న అభివృద్ధిని అమలుజరిపి లాభపడవలయునని బోధించిరి

(2) మానుకోట తాలూకా కాంగ్రెసు కమిటీవారు బంజరు అమ్మపాలెం గ్రామరైతుల ఆహ్వానముపై వెళ్ళిరి అచటి గ్రామరైతులు ఊరేగింపుతో బండిపై తాలూకా అధ్యక్షులు శ్రీ కంకిపాటి రమణారావు గారు మరియు శ్రీ నూకల రాంచంద్రారెడ్డిగార్లను ఊరేగింపుతో తీసుకొనివెళ్ళి రైతుల విజ్ఞప్తులను ఇబ్బందులను తెల్సుకొనిరి సాయంత్రం పబ్లిక్ మీటింగ్ శ్రీ నూకలరాంచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరుపబడినది యీ మీటింగ్‌లో శ్రీ కంకిపాటి రమణారావు, గండేపల్లి సత్యనారాయణరావు, గండి, మల్లికార్జున్ రావు, శ్రీజగన్నాథరెడ్డిగార్లు ప్రసంగించుచు అందరు ఐకమత్యముతో మెలంగి ప్రభుత్వము చేయుచున్న ప్రణాళికలను పెంపొందింప జేయగలరని హెచ్చరించారు

నిర్విరామ సైకిలింగ్

తాండూర్, అక్టోబర్ 29

మోహన్‌లాల్ అనే 20 ఏండ్ల యువకుడు 23 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభించి మరునాడు ఉదయం 10 గంటలవరకు హైస్కూలుఆవరణలో నిర్విరామ సైకిలింగ్‌ను నిర్వహించాడు

ఆ తరువాత డిప్యూటీ కలక్టర్ అధ్యక్షతలో జరిగిన సమావేశంలో సైకిలిస్టుకు బెండికప్పు, మెడల్ బహూకరించబడినవి

దొంగతనము

ఘనపురం, అక్టో 27

వరంగల్లు తాలూకా ఘనపురం స్టేషను గ్రామంలో కటుకం చంద్రయ్య అనే ఒక వైశ్యుని ఇంట ఈనెల 21వ తేదిరాత్రి సుమారు ఒంటి గంటకు దొంగులుపడి సుమారు రు700లు విలువజేయు సొమ్ము పోయింది ఆ రోజే పండుగకని చంద్రయ్య భార్యకు కొన్న కొత్త చీరెతోపాటు పీతాంబరం మరికొన్ని బట్టలు, బంగారం, వెండి, దేవుని విగ్రహాలు కూడపోయినవానిలో చేరిఉన్నాయి

"దసరారోజున గొర్రెల వధ"

తొర్కాపురం, అక్టో 30

భువనగిరి తాలూకాలోని తొర్కాపురం గ్రామంలో కంటంయాదయ్య అను పోలీసుపటేల్‌గారు 20-10-55 దసరారోజున యాదవుల వద్దనుంచి అక్రమముగా ఆరు గొర్రెలను పట్టి తెప్పించి చావిడివద్ద తలుపునరికించెను యిట్టి అక్రమము నిజాంపరిపాలనకాలములో పోలీసు పటేలు, పట్వారీలు చేసిన దౌర్జన్యమును జ్ఞప్తికి తెచ్చుచున్నది

విజయదశమి మహోత్సవము

గుడిపల్లి, అక్టోబర్ 30

గుడిపల్లితాలూకా దేవరకొండలో దసరానాడు సాయంత్రం 4 గంటలకు పంచాయితీహాల్‌వద్ద సంధ్యా హవననాంతరము శ్రీ విడియాల రాములుగారు 'ఓం' ఝుండావందనమొనర్చిరి ఆర్యసమాజమునుగురించి శ్రీ ఎ సత్యనారాయణరెడ్డిగారు ''ఓం'' పతాకతో అశ్వారూఢులై ఊరేగింపులో జమ్మివృక్షము కడకు వెళ్ళిరి జమ్మిపూజానంతరము తిరిగి స్థానికదేవాలయము ఆంజనేయస్వామివద్ద పూజానంతరము పంచాయితీ హాల్‌వద్దకి వెళ్ళిరి రాత్రి 8 గంటలకు భజన మరియు శ్రీ చెన్నారెడ్డి గారి బుర్రకథచెప్పిరి రాత్రి 10 గంటలకు శాంతి పారములలో సభ ముగిసెను

మునూరు కాపుసంఘము

దర్దెపల్లి, అక్టోబర్ 29

దర్దెపల్లిలో "మన్నెపు విజయదశమి" సందర్భసమయమున "మునూరుకాపుసంఘము" యేర్పాటుకావించబడినది

ఇట్టిసంఘమునకు అధ్యక్షుడు శ్రీ శిద్దెం లక్ష్మీనర్సయ్యగారు ఉపాధ్యక్షుడుగా శ్రీ శిద్దెం సోమనర్సయ్యగారు ప్రధానకార్యదర్శిగా శ్రీ వల్లె వెంకటరెడ్డిగారు సహాయకార్యదర్శిగా శ్రీ శిద్దెం వాసుదేవరెడ్డిగారు

సభ్యులుగా శ్రీయుతులు శిద్దెం రాజయ్య, పల్లెరాజయ్య, తాడెం మల్లయ్య, శిద్దెంరాఘవరెడ్డి, తాడెం సోమయ్యగారలు ఎన్నికైరి

నార్సింగి హాలుకా పునాస పంట దుస్థితి

నార్సింగి, అక్టో 28

మెదకుతాలూకా నార్సింగి హాలుకాలో ఈసంవత్సరము 1955 అధిక వర్షాలవలన పునాస పంటలు నూటికి (75) పాళ్ళు చెడిపోయినవి కొన్నిచేలు పొప్ప మరియు గడ్డిగా అక్కరకు రాకుండా అయినవి. ముందు వ్యవసాయం యెట్లు నడువగలదోఅనే భయభీతులు ప్రజలలో కలుగుచున్నవి 15-10-55 నాడు మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి రెవెన్యూ మినిస్టర్‌గారికి మెదకు దళారాలో కొన్ని గ్రామాల ప్రజలు పునాస తలపు మాఫీకై దరఖాస్తు సమర్పించుకొన్నారు.

భారతదేశంలో యాత్రిక పరిశ్రమ
భారతప్రభుత్వ కృషివల్లజరిగిన అభివృద్ధి

రెండవ ప్రపంచ యుద్ధానంతరం పశ్చిమ ఐరోపాలోని వివిధ దేశాలు చితికిపోయిన తమ ఆర్థిక వ్యవస్థను పునః పటిష్ఠం చేసుకోడానికి యాత్రిక పరిశ్రమను ఏనియోగించుకున్నాయి 1952లో క్రిందపేర్కొన్న దేశాలు యాత్రిక పరిశ్రమద్వారా ఆర్జించిన విదేశ మారకాన్ని బట్టి, ఐరోపా యాత్రిక పరిశ్రమఎంత అభివృద్ధి చెందినదో తెలుసుకోవచ్చును

ఇటలీ ప్రయాణీకుల సంఖ్య 54,05,813 పౌన్లు 2460 లక్షలు, స్విట్జర్లాండు ప్రయాణీకుల సంఖ్య 53,30,155 పౌన్లు 1659 లక్షలు ఫ్రాన్సు ప్రయాణీకుల సంఖ్య 31,91,700 పౌన్లు 1330 లక్షలు, బ్రిటను ప్రయాణీకుల సంఖ్య 7,23,954 పౌన్లు 2234 లక్షలు

అయితే, భారతదేశం లో యాత్రిక పరిశ్రమాభివృద్ధికి తగుసిఫార్సులు చేయవలసిందని 1945 లో భారతప్రభుత్వం సర్ జాన్ సార్జెంటు అధ్యక్షత క్రింద ఒకకమిటీని నియమించింది ఆకమిటీ 1946 మే నెలలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది 1949 డిసెంబరులో కేంద్ర రవాణా మంత్రిత్వశాఖలో యాత్రికసమాచార విభాగం ఏర్పాటు చేయబడింది తరువాత బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు నగరాలలో నాలుగుప్రాంతీయ యాత్రిక సమాచార కార్యాలయాలునెలకొల్పబడ్డాయి అయితే యాత్రికపరిశ్రమను అభివృద్ధిపరచడమంటే విదేశ యాత్రికులను విశేషంగా ఆకర్షించడమే కాబట్టి, విదేశాలలో కూడా కొన్ని యాత్రిక సమాచార కార్యాలయాలు నెలకొల్పబడింది మొట్టమొదట సారిగా, 1951 డిసెంబరులో న్యూయార్కులో యిలాంటి కార్యాలయం ఒకటి ఏర్పాటు చేయబడింది ఇటీవల, శాన్‌ఫ్రాన్సిస్కో, లండన్ నగరాలలో కూడా రెండు కార్యాలయాలు నెలకొల్పబడ్డాయి ఫ్రాన్సు పశ్చిమ జర్మనీ, స్కాండినేవియా, ఆర్జెంటైనా, సింహళ, ఆస్ట్రేలియా దేశాలలో కూడా యాత్రిక సమాచార కార్యాలయాలు నెలకొల్పతలపెటబడింది

ప్రస్తుతంభారతదేశంలోమొత్తం 13 కేంద్రాలతో యాత్రిక సమాచార కార్యాలయాలు పనిచేస్తున్నాయి బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలో ప్రాంతీయ కార్యాలయాలూ శ్రీనగర్, ఆగ్రా బెనారస్, జయిపూరు, భోరంగాబాదు, బెంగుళూరు, డార్జిలింగు, సిమ్‌లా, ఊదకమండలాలలో సమాచార కార్యాలయాలూ ఏర్పాటు చేయబడ్డాయి

అయితే, విదేశయాత్రికులను ఆకర్షించాలంటే' దేశంలో గల వివిధ చరిత్ర ప్రసిద్ధిగన్న తావులను గురించీ, ప్రకృతి సౌందర్యానికి ఆలవాలమయిన ప్రాంతాలను గురించీ సమాచారాన్ని అందజేయడమే గాకుండా, వారు దేశములో సుఖంగా పర్యటించేందుకుగాను ప్రయాణ సౌకర్యాలనూ, వసతిసౌకర్యాలనూ యితోధికంగా పెంపొందించ వలసివుంది ఇందుకై నిరంతరం ప్రయత్నాలు సాగుచున్నాయి.

సాహిత్యసభ

యెల్లారెడ్డి, అక్టోబర్ 30

ప్రభుత్వోన్నత పాఠశాల యెల్లారెడ్డిలో సారస్వతసమితి యాజమాన్యమున ఇటీవల సాహిత్యసభలు జరుపబడెను శ్రీ దోర్బల విశ్వనాథశర్మ (సాహిత్య విద్యాప్రవీణ) శ్రీ అభినవపోతన వానమామలై వరదాచార్యులు గారు సాహిత్యముపై ఉపన్యాసమిచ్చిరి శ్రీ వరదాచార్యులుగారు తమ స్వంత కావ్యము గానము చేసిరి ఈ సమావేశంలో సుమారు మూడువందల సారస్వతప్రియులు పాల్గొనిరి

గ్రామవిద్యా కమిటి

ఖమ్మం, అక్టోబర్ 30

ఖమ్మంతాలూకా పెదగోపతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఆర్డరుప్రకారం గ్రామ విద్యాకమిటీని క్రింది సభ్యులతో ఏర్పాటుచేసినారు

1 సంపెట రామారావు, 2 కేసా కృష్ణమూర్తి, 3 యస్ వెంకయ్య

ఐక్యరాజ్య సమితి కీర్తి ప్రతిష్ఠలు
ఇనుమడించుటకు భారతదేశం చేస్తున్న కృషి

న్యూఢిల్లీ, అక్టో 30

భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొందినప్పటినుండీ ఐక్యరాజ్యసమితి ద్వారా సాగిస్తున్న తీవ్రతరకృషి ఆ సంస్థ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేయడానికి విశేషంగా తోడ్పడింది ఒకదశాబ్దంలోపుగానే ఆర్థికముగానాని, సైనికంగానాని అత్యధిక స్తోమత లేకపోయినా భారతదేశం గొప్ప రాజకీయదక్షతగల దేశంగా, పరిపంచ నాయకత్వ దేశంగా పరిశ్రమించింది ఐక్యరాజ్యసమితి సమకూర్చిన సభావేదికతోడ్పాటులేకుండా అది సాధ్యమైఉండేది కాదు

ఐక్యరాజ్యసమితి భారతదేశము కోసం సృష్టింపబడిందాఅనీ, భారతదేశం ఐక్యరాజ్యసమితిని ఉద్ధరించడానికే యేర్పడిందా అనీ అపిస్తూ ఉంటుంది ఐక్యరాజ్యసమితిసూత్రావళికి అనుగుణంగా ప్రపంచ దేశాలు వ్యవహరించాయని భారతదేశంఎప్పుడు పట్టుదలతోకృషిచేయకపోతే భారతదేశం ఈనాడుపొందిన అంతర్జాతీయ ప్రాముఖ్యం లభ్యంకాక పోయి ఉండవచ్చును

ప్రపంచదేశాలు రాజకీయంగా పరస్పరం ఆధారపడిఉండడం యీనాడు ఎక్కువకావడమే ఐక్యరాజ్యసమితి మనుగడకు ప్రధాన కారణమయింది ప్రపంచంలోని వివిధ దేశాలమధ్య వాస్తవిక విషయాలనాధారంగాచేసి, రాజకీయ భాగస్వామ్యాన్ని నెలకొల్పడానికి ఆ ప్రపంచ సంస్థ తోడ్పడుతున్నది ఈవిషయంలో భారతదేశప్రశంసనీయమయిన కృషిని సాగించింది

అతి క్లిష్ట విషయాలతో కూడిన కొరియా సమస్యను ఐక్యరాజ్యసమితి ఎదుర్కొనవలసివచ్చినప్పుడు ఆ సమస్యా పరిష్కారానికి భారతదేశం కావించిన కృషి ప్రపంచదృష్టిని ఆకర్షించినది నిజానికి ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించినప్పటి నుంచీ భారతదేశం దాక్షిణ్యకృషికి తోడ్పడుతూనే ఉన్నది ఇండోనేషియా సమస్యా పరిష్కారానికి భారతదేశం ఆస్ట్రేలియాతో కలసి కృషిసాగించింది

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో కూడా భారతదేశం అతి ప్రముఖ పాత్రను నిర్వహించింది

మానవస్వత్వాలసంఘం, ప్రపంచ వైజ్ఞానిక సంఘం, పెరుకబడ్డదేశాల ఆర్థిక పురోభివృద్ధికి సాంకేతిక సహాయ కార్యక్రమం మొదలయిన వాటిని రూపొందించడానికి భారతదేశం విశేషంగాతోడ్పడింది సమితి సాంకేతిక సహాయ కార్యక్రమము వల్ల భారతదేశంకూడా లాభాన్ని పొందింది

ఆల్ హైదరాబాద్ ఆయుర్వేదిక్ యూనియన్

హైదరాబాద్, అక్టో 30

తేది 29- 10- 55 శనివారము నాడు 8 గంటలకు అఖిలహయిద్రాబాద ఆయుర్వేద యూనియన్ పక్షమున కీ శే శ్రీవడ్లకొండ నరసింహారావుగారు దివంగతులైనందుకు నారాయణ విలాస్ కింగ్‌కోఠిలోని యూనియన్ కార్యాలయము నందు శ్రీ హకీం నారాయణదాసు గారి అధ్యక్షతన శోకసభ జరుపబడినది

హైదరాబాద నగరములోని వైద్య ప్రముఖులు వందమంది ఈ సభలో పాల్గొని తమ సంతాపమును వెలిబుచ్చినారు శ్రీ నరసింహారావుగారి సేవలను ప్రశంసించినారు వీరుఆయుర్వేదోన్నతికి చేసినకృషిని ఉద్గమించారు

ముదిరాజ సంఘ స్థాపన

వేములవాడ, అక్టోబర్ 30

తేది- 25- 10- 1955న వేములవాడలో శ్రీ నారాయణరావు హైదరాబాద ముదిరాజ సభ ప్రధాన కార్యదర్శిగారి ఆధ్వర్యమున ముదిరాజ సంఘ స్థాపనము జరిగినది సభలో శ్రీ ఎమ్ ఆర్ వర్మగారు శ్రీ శేషయ్య గంధీరావుపేటగారు శ్రీ ముదిరాజ జాతి అభివృద్ధికొరకై ఉపన్యసించిరి తరువాత దిగువకనబడిన అధికారవర్గము ఎన్నుకొనబడింది అధ్యక్షులు శ్రీపిల్లి ఆశయ్యగారు

ఉపాధ్యక్షులు శ్రీ రేగుల నర్సయ్యగారు, కోశాధ్యక్షులు శ్రీచిక్కుడు రామయ్యగారు, కార్యదర్శి శ్రీ మామిండ్ల రాజయ్యగారు, సహాయ కార్యదర్శి శ్రీరేగుల నర్సయ్యగారు

ప్రపంచశాంతికోసం ఆసియా ఐక్యత
శ్రీమతి రామేశ్వరీనెహ్రూ
(ఆసియా సమైక్యత భారతకమిటీ అధ్యక్షురాలు)

ఆసియా సమైక్యత జాతీయ కమిటీ హైదరాబాదులో 21 నుండి 23 అక్టోబర్ 1955 తేదీలలో అఖిలభారత ఆసియా సమైక్యతా, శాంతిమహాసభను జరుపబోతూంది.

ఆసియా దేశాల మహాసభ, గత ఏప్రిల్ నెలలో ఢిల్లీలో జరిగింది ఈ మహాసభ రాజకీయ, వివిధరాజకీయాభిప్రాయాలుగల ఉద్యోగులు ప్రముఖ వ్యక్తులతండి కది పొందినఆదరణమూ, మన్ను ఆసియా సమైక్యత జాతీయకమిటీని ఏర్పాటు చేసి ఆసియా దేశాల మహాసభలో అంగీకరించబడిన తీర్మానాలను ప్రజాసమ్మతం చేయటానికి ప్రోత్సహించింది

ఏప్రిల్ నుండి ఇప్పటివరకూ ఎన్నో ఘటనలు నేడంగజరిగిపోయినవి నాలుగు అగ్రరాజ్యాధిపతుల జెనీవా సమావేశం ప్రపంచంలో నిజశాంతికి ద్వారాలు తెరిచింది ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ కమిషన్ ఉపసంఘం సమావేశం కాబోతుంది ఈ అతిప్రధాన విషయంపై అంగీకారం కుదరుతుందని అన్నిదేశాల ప్రజలూ గొప్పఆశలు పెటుకున్నారు ఈమధ్యకాలంలో నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులూ, సమావేశం కాబోతున్నారు కావున ఈ సమావేశాన్ని విజయంగా జయప్రదం చేసేందుకు ప్రజాభిప్రాయాన్ని నొక్కిచెప్పాలి

బాండుంగ్ మహాసభ విజయమూ, నాలాదేశాలచేత పచేలి పూర్తిగా అంగీకరించబడటమూ, ఇతరదేశాలు ఈమార్గము ననుసరించేటట్టు దారి మార్చుతున్నాయి పరిష్కరించబడవలసిన ఎన్నోసమస్యలు ఇంకా అపరిష్కృతాలుగానే వున్నాయి కొత్తగా ఉద్రేకాల మధ్యంపజేసే ఎన్నో ఘటనలు సంభవించినవి ఆయాదేశ సమస్యల్ని చర్చించేందుకు అగ్రరాజ్యాధిపతుల సమావేశం ఒకటి జరుగాలని మనం ఆశించాము ఈ మార్పుకు మనం జ్ఞానాన్నీ, భావాల్నీ వ్యాపింపజేయటంలోనూ చాలాచేయాల్సివుంది ఆసియా పునరుత్థానం, ఐక్యతాభావంనుండి చిగురించిన కోర్కెఅది ఆసియా, ఆఫ్రికా ప్రజల వార్తల్ని ప్రచురించే దుకు, సంస్కృతి సంఘాలమార్పుకూ, మహాసభ ఒక నిశ్చితమయిన కార్యక్రమాన్ని సిద్ధం చేయాలి సామ్యా మానవు పుష్కలయోగ్యమయిన అంశాలు వార్తల గురించి భిన్నకరపత్రాల్ని ప్రచురించటంవల్ల చాలాప్రయోజనంవుంది ఆసియాదేశాల సంస్కృతిని గురించి, విద్యాసంస్థలూ వివిధ విషయాలపై ఉపన్యాసాలూ, ఈప్రదేశ కోసమే ఏర్పరచవచ్చు

ఆసియాదేశాల మహాసభలో, అర్థికరంగంలో చాలాప్రతిపాదనలు చేయబడ్డాయి వ్యాపారాభివృద్ధి ఎగుమతి మార్పిడీ, జీవనప్రమాణాన్ని హెచ్చించేందుకు ఏర్పాటుపడిన గటివ్యవస్థా, మొ॥ వాటిని ఆచరణలో పెట్టేందుకు గట్టిప్రతిపాదనలు హైదరాబాదు మహాసభలో తీసుకోబడుతాయి

పాంథుకసమస్యల్ని గురించి, ప్రత్యేకంగా స్త్రీస్థానం, బిడ్డలరక్షణ మొదలైనవాటినిగురించి చాలాపని చేయాల్సివుంది

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు తేవాలనే నిర్ణయాలతోవున్న జెనీవామహాసభ శాస్త్రీయ రంగంలో, ఒక నూతనయుగాన్ని స్థాపించింది. శాస్త్రీయ సమాచారాన్ని మార్పిడిచేసుకోటమూ అందుకుసంబంధించిన ఇతర విషయాలూ, మనదేశంలో మనపనికి ఒక కార్యక్రమాన్ని కల్పిస్తాయనడంలో సందేహంలేదు

దేశంలోని వివిధభాగాలనుండి 100 తుంది డెలిగేట్లు మహాసభకు హాజరవుతున్నారు వారిలో, జీవితమార్గాలన్నింటిలోనూ విభిన్న అభిప్రాయాలుగల వ్యక్తులుంటారు అందరిసహకారమువల్ల ఈమహాసభ జయప్రదమౌతుందని విశ్వసిస్తున్నాను

భారత నౌకాదళం
ఆర్టిఫిషర్ అప్రెంటిసుల రిక్రూట్మెంటు

హైద్రాబాద్, అక్టో 29

భారత నౌకాదళంలో ఆర్టిఫిషర్ అప్రెంటిసులను చేర్చుకొనుటకై సికింద్రాబాదు రిక్రూట్మెంటు బ్రాంచి ఆఫీసులో 1955 అక్టోబరు, నవంబరు నెలలలో ఒక పోటీ పరీక్ష జరుపబడుతుంది పరీక్ష జరుగు తేది తరువాత ప్రకటించబడుతుంది పరీక్ష ఇంగ్లీషు, లెక్కలు, జనరల్ సైన్సులలో జరుగుతుంది

అభ్యర్థులు మెట్రిక్యులేట్లు అయి వుండవలెను వారి బరువు 94 పౌనులకు సైగాను, ఎత్తు 5 అ సైగాను, ఛాతీ 29 అం 31 అం వయస్సు 15 - 17సం॥ మధ్య వుండవలెను పరీక్షకు హాజరైన తేది వుండవలెను పరీక్షకు హాజరైన అభ్యర్థులు, ఇంటర్వ్యూ, అంతిమపరీక్ష, సెలెక్షన్‌ల కొరకు బొంబాయి, ఇన్స్టిలోనావాలా కమాండింగ్ ఆఫీసు సమక్షమున హాజరుకావలెను వారికి బొంబాయికి రాను, పోను ఉచితంగా రైల్వే ప్యాసులు ఇవ్వబడుతాయి బొంబాయిలో అంతిమంగా ఎన్నుకోబడు విద్యార్థులు వెంటనే శిక్షణ కేంద్రములో చేరవలసి వుంటుంది

ఇతర వివరములను సికింద్రాబాదు, 217 క్లబ్‌రోడ్డులోని అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరునుంచి తెలుసుకోవచ్చును

ఉపాధ్యాయక్లబ్

శంకరంపేట, అక్టోబర్ 27

అక్టోబరు నెలవుల సందర్భమున ఈ గ్రామ జన్మనివాసులైన యీ పాధ్యాయులందరు నొకచోటికి చేరి "జన్మనివాస ఉపాధ్యాయక్లబ్బు శంకరంపేట" యనునదొక దానిని నెలకొల్పిరి శ్రీయం ఈశ్వరయ్యగారు అధ్యక్షులు, పి మాణిక్యంకార్యదర్శిగా నెన్నుకోబడిరి

ఇదే సందర్భమున నెలవుదినములలో సాంఘిక సేవ చేయుటకు సంకల్పించుకొని గ్రామం చెంతల బాలికల ప్రాథమిక పాఠశాలనుండి రోడ్డు నిర్మాణమునకు పూనుకొనిరి.

22-10-55 నాడు శ్రీ వెంకట రాజేశ్వరరావుగారి ఎం ఎల్ ఏ గారిచే ఉదయము గం 5-30 లకు "రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవము" చేయబడినది పిదప ఉపాధ్యాయవర్గమత్యుత్సాహముతో ఈకార్యక్రమమునొక సప్తాహముగా జరుపనిశ్చయించుకొన్నది

శ్రీ పి. హనుమంతరావు
నాగరకర్నూలు తాలూకాలో పర్యటన

హయిద్రాబాదు, అక్టో 30

రెవెన్యూశాఖ ఉపమంత్రి పి హనుమంతరావు నాగర్‌కర్నూల్ తాలూకాలోని వివిధ గ్రామాల నవంబర్ 5 నుండి మూడురోజుల పాటు పర్యటిస్తారు

(ఎ ఎన్. ఎస్)